నవతెలంగాణ
1
మెదక్
శుక్రవారం | 31 జనవరి 2025 | www.navatelangana.com

మహనీయులను మరిచిన మండల నాయకులు

గాంధీ వర్ధంతి అని గుర్తు లేదేమో మరి

నవతెలంగాణ-శివ్వంపేట



దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను మరువొద్దని, గాంధీ చూపిన శాంతిమార్గంలో పయనించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పదే పదే ప్రసంగిస్తున్నా గాని అవన్నీ ఉత్తుత్తి మాటలేనని తేలిపోయింది. ఆంగ్లేయుల పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు, జాతిపిత మహాత్మా గాంధీని, ఆయనకు నివాళి ఘటించడం మాత్రం మరచిపోయారు. గురువారం గాంధీ వర్ధంతిని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరచిపోయారు. మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాలలో మహాత్ముని విగ్రహాలు ఏర్పాటు చేసినాగాని గాంధీజీ జయంతి, వర్ధంతి చేయకుండానే మండల అధికారులు, నాయకులు మహనీయులను అవమానపరుస్తున్నారు. ఉదాహరణకు దొంతిలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఇరుపార్టీల నాయకులు పోటాపోటీగా రాజకీయాలు చేయడం గుర్తుంది గాని గాంధీ వర్ధంతి చేయడంలో మాత్రం ఏ పార్టీ నాయకులు కూడ ముందుకు రాకపోవడం దురదృష్టకరమనే చెప్పక తప్పదు మరి.

అంగన్వాడీ టీచర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

సిఐటీయు జిల్లా కార్యదర్శి జి. సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి



అంగన్వాడి టీచర్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలని సిఐటీయు జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటీయు ఆధ్వర్యంలో కలెక్టర్ ఏవో పరమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ పాత భవనంలో నడుస్తుందన్నారు. వారం రోజుల క్రితం పైపెచ్చుబడి పిల్లలకు గాయాలయ్యాయన్నారు. భవనం నిర్మించి 30 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ప్రమాదకరమని అనేక సందర్భంలో సంబంధిత సిడిపిఓ కు చాలాసార్లు టీచర్ చెప్పిన సిడిపిఓ స్పందించలేదన్నారు. అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ టీచర్స్ పై సస్పెన్షన్ ఎత్తివేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

పొలిటికల్, పోలీస్ పైరవీలు

ఇష్టారాజ్యంగా హెడ్‌కానిస్టేబుళ్ల పోస్టింగ్‌లు



- మంత్రి, ఎమ్మెల్యే, ఎస్పీ వంటి అధికారుల గన్‌మెన్లకు ప్రాధాన్యత
- జూనియర్లకు స్థానికంగా సీనియర్లకు దూరంగా పోస్టింగ్‌లు
- అనారోగ్యం, కుటుంబ సమస్యలతో దూరం వెళ్లలేని సీనియర్లు
- సీనియార్టీ ప్రకారం పోస్టింగ్‌లివ్వాలని మంత్రి రాజనర్సింహకు వినతి
- జీవితాంతం కానిస్టేబుల్‌గానే ఉండిపోవాలా అంటు ఆవేదన
- తమకు న్యాయం చేయాలని సీనియర్ల మొర

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పొలిటికల్, పోలీస్ బాస్‌ల పైరవీల జోరు నడుస్తోంది. అయిన వాళ్లకు ఆకులో కాని వాళ్లకు కంచంలో అన్న సామెతను రుజువు చేస్తూ నచ్చిన వాళ్లకు మంచి ప్రాంతంలో పోస్టింగ్‌లిచ్చారు. ఆర్డర్ ఆఫ్ సీనియారిటీ, రొటేషన్ పద్దతిలో కాకుండా ఇష్టారాజ్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పోలీస్ ఉన్నతాధికారుల వద్ద పనిచేసి పదోన్నతి పొందిన జూనియర్లకు మాత్రం స్థానికంగా పోస్టింగ్‌లు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. సీనియర్లను మాత్రం దూర ప్రాంతాలకు పంపినట్లు సమాచారం. పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు పలువురు సీనియర్ కానిస్టేబుళ్లు ఆరోపిస్తున్నారు. సీనియార్టీ ప్రకారం పోస్టింగ్స్ ఇవ్వాలని ఏకంగా మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి సీనియర్లు విన్నవించినా పైరవీల తంతు ఆగలేదంటున్నారు. గతంలో ఐజీపీగా ఉన్న తరుణ్‌జోష్ మాత్రం సీనియార్టీ, రొటేషన్ పద్దతిలో పోస్టింగ్‌లు ఇచ్చారు. ప్రస్తుతం ఆ పద్దతి అమలు కాలేదంటున్నారు.

పారదర్శక పాలన అందిస్తామని ప్రభుత్వ పెద్దలు ఎన్ని చెప్పినా క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా అవినీతి, బంధుప్రీతి, పైరవీల జోరు మాత్రం తగ్గట్లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖలోనే ఎక్కువ పైరవీలు, అవినీతి సాగుతున్నట్లు జనం చర్చించుకుంటున్నారు. జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా ప్రమోషన్స్ ఇచ్చారు. ప్రమోషన్ పొందిన కానిస్టేబుళ్లకు పోస్టింగ్ ఇచ్చే విషయంలో పారదర్శకత పాటించలేదనే ఆరోపణలున్నాయి. సీనియార్టీ ప్రకారం కాకుండా ఇష్టారాజ్యంగా జూనియర్లకు వారు కోరుకున్న ప్రాంతాలకు పోస్టింగ్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. మల్టీజోన్-2 పరిధిలో చార్మినార్-6 జోనల్‌లో ఉన్న సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి సైబరాబాద్, హైదరాబాద్‌లో కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. జిల్లాలో 30 మంది వరకు కానిస్టేబుళ్లు హెడ్‌కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ పొందారు. రాజకీయ నాయకుల సిఫార్సులు, డబ్బుల ప్రభావంతో పోస్టింగ్‌ల వ్యవహారం నడిచినట్లు చెబుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎస్పీ వంటి ఉన్నతాధికారుల వద్ద గన్‌మెన్లుగా డ్రైవర్లుగా, రైటర్లుగా పనిచేసిన వాళ్లు ప్రమోషన్స్ పొందిన వారిలో ఉన్నారు. వాళ్లకు మాత్రం సంగారెడ్డిలోనే పోస్టింగ్ వేసినట్లు ఆరోపణలున్నాయి. అనారోగ్య సమస్యలు, కుటుంబ, శారీరక ఇబ్బందుల రీత్య దూర ప్రాంతాలకు వెళ్లి డ్యూటీ చేయడం కష్టమవుతున్నందున సీనియార్టీ ప్రకారం పోస్టింగ్‌లు ఇవ్వాలని పలువురు సీనియర్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. అయినా సీనియర్లకు దూరంగా పోస్టింగ్ ఇవ్వడం వల్ల తాము అక్కడికి వెళ్లలేకపోతున్నామంటున్నారు. గతేడాది ప్రమోషన్ పొంది సైబరాబాద్‌కు వెళ్లన వారిలోనూ సీనియర్లను కాకుండా జూనియర్లను సంగారెడ్డికి పోస్టింగ్ వేసి సీనియర్లకు అన్యాయం చేసినట్లు చెబుతున్నారు.

పైరవీలకు కొన్ని ఉదారహణలు...

పోలీస్ హెడ్‌కానిస్టేబుళ్ల పోస్టింగ్ విషయంలో పలువురు జూనియర్లు పైరవీలు చేసి నచ్చిన చోటికి వచ్చినట్లు సమాచారం. 2025 జనవరిలో సంగారెడ్డి జిల్లాలో 30 మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ వచ్చింది. అందులో కొందరు జూనియర్లుగా ఉన్న వాళ్లు పైరవీతో సంగారెడ్డిలోనే పోస్టింగ్ వేయించుకున్నారు. ఉదాహారణకు 2009 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి సంగారెడ్డి ఎస్పీ ఆఫీస్‌లో డ్రైవర్‌గా ఉన్నారు. ఆయనకు సంగారెడ్డిలోనే పోస్టింగ్ వేశారు. అదే ఎస్పీ ఆఫీస్‌లో రైటర్‌గా ఉన్న వ్యక్తి కూడా సంగారెడ్డిలోనే పోస్టింగ్ వేయించుకున్నారు. ఎస్పీ గన్‌మెన్‌గా ఉన్న మరో కానిస్టేబుల్ సైతం ఇక్కడే పోస్టింగ్ వేయించుకున్నారు. ఎఎస్పీ గన్‌మెన్‌గా ఉన్న కానిస్టేబుల్‌కు కూడా సంగారెడ్డిలోనే పోస్టింగ్ ఇచ్చారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వద్ద గన్‌మెన్‌గా ఉన్న కానిస్టేబుల్‌కు కూడా ఇక్కడే పోస్టింగ్ వేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ ఎస్కాట్ డ్రైవర్‌గా, గన్‌మెన్‌గా ఉన్న వాళ్లు సైతం సంగారెడ్డిలోనే పోస్టింగ్ వేయించుకున్నారు. అలాగే మోటర్ ట్రాన్స్‌ఫోర్ట్ ఆర్‌ఐ దగ్గర పనిచేస్తున్న కానిస్టేబుల్ సైతం సంగారెడ్డికే పోస్టింగ్ వేయించుకున్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి గన్‌మెన్ సైతం ఇక్కడికే పోస్టింగ్ తెచ్చుకున్నారు. వీరంతా కూడా జూనియర్లు అయినా పైరవీలతోనే స్థానికంగా పోస్టింగ్ వేయించుకున్నట్లు తెలుస్తోంది. 2003 బ్యాచ్‌కు చెందిన వాళ్లను దూరంగా 2009 బ్యాచ్‌కు చెందిన వాళ్లను మాత్రం స్థానికంగా పోస్టింగ్ వేయడం పలు విమర్శలకు దారి తీస్తుంది. 2016లో జిల్లాలు ఏర్పడినప్పుడు ఆర్డర్ టు సర్వే ప్రకారం ఎక్కడ పోస్టింగ్ వేస్తే అక్కడికి వెళ్లాల్సి ఉన్నా ప్రస్తుతం ఉన్న కానిస్టేబుళ్లు మాత్రం సిద్దిపేట ఇతర ప్రాంతాలకు వెళ్లలేదు. ఇక్కడే రిక్రూట్‌మెంట్ ఇక్కడే రిటైర్మెంట్ అన్నట్లుగా కొందరు నడిపించుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

పలువురు సీనియర్లకు అన్యాయం

హెడ్‌కానిస్టేబుల్ పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయలో పలువురు సీనియర్లకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2003 బ్యాచ్‌కు చెందిన 8 మంది సీనియర్లకు మాత్రం సంగారెడ్డిలో కాకుండా సైబరాబాద్, హైదరాబాద్‌కు పోస్టింగ్ వేశారు. జూనియర్లకు స్థానికంగా వేసి సీనియర్లకు దూరంగా పోస్టింగ్ వేయడం వల్ల తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో గతంలోనే పదోన్నతి వచ్చినా ఆరోగ్య పరిస్థితుల రిత్య అక్కడికి పోకుండా ఇక్కడి ఉండి పదోన్నతిని వదులుకున్నారు. ఈ సారి పదోన్నతి వచ్చినా దూర ప్రాంతానికే పోస్టింగ్ వేయడం వల్ల మళ్లీ అక్కడికి పోలేని పరిస్థితి ఉందని ఆవేదన చెందుతున్నారు. 21 ఏళ్లుగా పనిచేస్తున్న కొందరు కానిస్టేబుళ్లు జీవితాంతం పదోన్నతి లేకుండా పోతుందని బాదపడుతున్నారు. ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఇబ్బందులున్నందున దూర ప్రాంతాలకు వెళ్లలేక పదోన్నతిని వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఐజీపీగా తరుణ్‌జోష్ ఉన్నప్పుడు పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో సీనియార్టీ, రొటేషన్ పద్దతిని అమలు చేసి అందరికీ న్యాయం చేకూర్చారు. ప్రస్తుతం అలా జరగలేదని సీనియర్లు పేర్కొంటున్నారు.

పారదర్శకంగానే జరిగాయి: ఎఎస్పీ

హెడ్‌కానిస్టేబళ్ల ప్రమోషన్స్, పోస్టింగ్‌ల విషయం పారదర్శకంగానే జరిగాయని ఎఎస్పీ సంజీవరావు అన్నారు. నవతెలంగాణతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. సీనియార్టీ, రొటేషన్ పద్దతిలోనే పోస్టింగ్‌లుంటాయన్నారు. రేంజ్ కార్యాలయం నుంచే పోస్టింగ్‌లు వేశారు. పైరవీలకు తావుండదన్నారు.

కక్ష్య పూరితంగా ఇంటి ప్రహారీ ని కూల్చి వేయిస్తున్నారు

అధికారులు స్పందించి ఆదుకోవాలి..

మున్సిపల్ ఆఫీస్ ముందు ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : సిద్దిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ కక్ష్య పూరితంగా తమ ఇంటి ప్రహారీని కూల్చి వేయిస్తున్నాడని ఆరోపిస్తూ ఓ కుటుంబం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన సిద్దిపేట మున్సిపల్ ఆఫీస్‌లో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణం 12 వార్డు పరిధి రాఘవేంద్ర నగర్ రోడ్డు నెంబర్ 8 లో పసుపునూరి నిర్మల, పసుపునూరి చంద్రం, శశిధర్ కుటుంబానికి స్థలం ఉండగా, అందులో సెట్ బ్యాక్ పోను, సుమారు వంద గజాల్లో మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రహారీ నిర్మించారని ఆరోపిస్తూ మున్సిపల్ అధికారులు ఇంటి ప్రహారీ గోడ కూల్చి వేశారన్నారు. వార్డు మాజీ కౌన్సిలర్ తెల్జీర్ రేఖ శ్రీనివాస్ యాదవ్ కక్ష్య పూరితంగా అకారణంగా ప్రహారీ గోడ కూల్చి వేయిస్తున్నాడని ఆరోపించారు. కాగా వారి ఆందోళనను వన్ టౌన్ పోలీసులు అడ్డుకుని వారికి సముదాయించి, అక్కడ నుంచి పంపించి వేసారు.

సూర్యాపేటలో కుల దురహంకార హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలిలి

కులాంతర వివాహితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలిలి

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్‌లి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

సూర్యాపేటలో కుల దురహంకార హత్య పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, కులాంతర వివాహితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్ లో జరిగిన కెవిపిఎస్ కార్యకర్తల సమావేశం కు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ హాజరైనారు..ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సూర్యాపేటలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళితులైన కృష్ణను సుపారిచ్చి అమ్మాయి కుటుంబ సభ్యులు అత్యంత కిరాతకంగా హత్య చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేకుండా పోయిందని, వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కులం పేరుతో దళితులను హీనంగా చూడడం వివక్ష పాటించడం అనేక రూపాలు అవమానించడం దాడులు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కుల దురాహంకార హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, కులాంతర వివాహితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిఐటీయు డివిజన్ కార్యదర్శి ఎస్ రమేష్ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్ ,ప్రవీణ్ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మైపాల్ నాయకులు కొటారి నర్సింలు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-సదాశివపేట



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన సదాశివపేట పట్టణ పరిధిలోని పీఎస్ఎంఎల్ కాలనీ ఎదురుగా జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు తెలిపిన ప్రకారం గురువారం మధ్యాహ్నం సంగారెడ్డి వైపు నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం, రోడ్డు దాటుతున్న మహిళను అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతురాలు ఎదురింటి బాలమ్మ(60 సంవత్సరాలు గుర్తించారు. మృతిరాలి కొడుకు వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎం.అడివయ్య

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీలో ఐదుగురున్నారు. అందులో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం.అడివయ్య కూడా ఉన్నారు. ఈ నెల 25-28 తేదీల్లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర 4వ మహాసభల్లో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైంది. అందులో అడివయ్య కూడా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో జిల్లాలో విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐ నాయకుడిగా పనిచేశారు. ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా కార్యదర్శిగా పనిచేసి విద్యార్థి ఉద్యమాన్ని మిలిటెంట్‌గా నడిపారు. పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాక సామాజిక న్యాయం కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంలో బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి మెదక జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. జిల్లాలో కుల వివక్ష, దేవాలయ ప్రవేశంలేకపోవడం, రెండు గ్లాసుల పద్దతి వంటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమాలు నడిపారు. సుదీర్ఘ సైకిల్ యాత్ర చేశారు. దళితులకు ఏ సమస్య వచ్చినా కేవీపీఎస్ స్పందించి బాధితులకు న్యాయం చేకూరే వరకు ఉద్యమాలు నడిపిన అనుభవముంది. ఆ తర్వాత ఎన్‌పీఆర్‌డీ జిల్లా బాధ్యతలు చూసిన అడివయ్య హైదరాబాద్ కేంద్రంగా బాధ్యతలు చూసేందుకు వెళ్లారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల జరిగిన సంఘం రాష్ట్ర మహాసభల్లో ఎన్నికయ్యారు. ఇబ్రహింపట్నంలోని తుర్కయాంజల్‌లో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మూడో మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన అడివయ్య సంగారెడ్డిలో జరిగిన 4వ రాష్ట్ర మహాసభల్లోనూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. అడివయ్య ఎన్నిక పట్ల ఎన్‌పీఆర్‌డీ సంగారెడ్డి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

అధికారులపై చర్యలు తీసుకోకుండా అంగన్వాడి టీచర్‌పై చర్యలా...?

వెంకటాపూర్ అంగన్వాడి టీచర్‌పై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేసి విధుల్లోకి తీసుకోవాలి

సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్





నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈ నెల 24న అంగన్వాడి కేంద్రం భవనం పైకప్పు కూలిన ఘటనలో నాణ్యతతో పాటించకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోకుండా అంగన్వాడి టీచర్ అంబిక సిడిపిఒలను సస్పెండ్ చేయడం దారుణమని సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. గురువారం నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైమరీ స్కూల్ కోసం 40 సంవత్సరాల క్రితం భవనం నిర్మించారు. 15 సంవత్సరాల కిందట భవనం శిథిలావస్తలో ఉన్నదని నూతన భవనం నిర్మించుకొని ప్రైమరీ పాఠశాల నడుస్తున్నదని, శిథిలావస్థలో ఉన్న భవనాన్ని అంగన్వాడి కేంద్రంకు ఇవ్వడంలో తప్పివరిదన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం రూ.1,50,000లతో భవనాన్ని రిపేర్ చేయించారని, రిపేర్ చేయించిన భవన పైకప్పులు కూలిపోవడంతో పిల్లలకు అంగన్వాడి టీచర్‌కు తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఈ ఘటనపై ఉన్నంత అధికారులతో సమగ్ర విచారణ జరిపి నాణ్యత పాటించకుండా భవనం నిర్మించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ అంబిక, సిడిపిఓలపై ఉన్న సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేసి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు శిథిలావస్థలో ఉన్న భవనాలలోనే కొనసాగుతున్నాయన్నారు. దీంతో టీచర్లు పిల్లలు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాం న్నారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎస్ రమేష్ నాయకులు సతీష్, మైపాల్, ప్రవీణ్, అరుణ్, కాన్సిరాం, సంతోష్‌లు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ప్లాట్లు ..పంచాయతీ ఆదాయానికి తూట్లు

నవతెలంగాణ-మనూర్



ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారు. నాగల్గిద్దా మండలం లో కొంత మంది రియాలేస్టేట్ వారు వ్యవసాయం భూమి కొని నాలా చేయకుండా ప్లాట్లు వేసి అమ్ముతున్నారు. దింతో గ్రామ పంచాయతీ లకు ఆదాయం లేకుండా పోయింది. రెవిన్యూ అధికారుల అండదండలతో భూమి గుంటల ప్రకారం కొన్న వారి పేరున రిజిస్టర్ చేయిస్తున్నారు. దళారులు రెవిన్యూ అధికారులు కలిసి ప్రభుత్వం ఆదాయానికి తూట్లు పొడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తక్కువ రేటుతో కొన్న భూమిని హై లెవల్ ప్రచారం చేస్తూ దళారుల దందా అదుపు లేకుండా పోయింది. ప్లాట్లు వేయాలంటే వ్యవసాయం భూమిని నాలా చేయాలి. అలా కాకుండ నిబంధనలు విరుద్ధంగా ప్లాట్లు చేసినా పట్టించుకొనే అధికారులు లేరు. గ్రామ పంచాయతీ అనుమతి తీసుకుంటే పంచాయతీకి ఆదాయం వస్తుంది. గ్రామాలలో ప్లాట్లు అమ్మాలన్నా, కొనాలన్నా, ఇండ్లు నిర్మాణం చేయాలన్నా గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించి అనుమతి తీసుకోవాలి. కానీ నిబంధన మాత్రం అమలు కావడం లేదు. అక్రమంగా ఇలాంటి దందాలు జరుగుతున్నా పట్టించు కొనే అధికారులు మామూళ్లు తీసుకొని చూడనట్లు ఉండడం విచిత్రం. ఇప్పటి కైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా ప్లాట్లు వెంచర్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: : మానభంగం, ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.50 వేల జరిమానాను విధించినట్లు డాక్టర్ బి. అనురాధ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని గో గ్రీన్ గ్రాండ్ ఇంటిగ్రేటెడ్ అపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖాన్పూర్ కు చెందిన అజయ్ గత సంవత్సరం ఆగస్ట్ లో మూడు సంవత్సరాల పాప పై అత్యాచారానికి పాల్పడగా, కేసు నమోదు చేసిన త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి, నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు. కాగా గురువారం డిస్టిక్ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి ఇరువురి వాదనలు విని, నేరస్తునిపై నేరం రుజువైనందున, నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా విధించినట్లు సీపీ తెలిపారు.

32 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

గంజాయి అక్రమ రవాణాపై సంగారెడ్డి జిల్లా పోలీసులు ఉక్కుపాదం

మహీంద్రా బొలెరో పికప్, మహీంద్రా బొలెరో, షిఫ్ట్ కారు, పది సెల్ ఫోన్లు, రూ.50వేల నగదు సీజ్.

ఏడుగురు నేరస్తుల అరెస్ట్.

నవతెలంగాణ-మునిపల్లి





సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోలు టోల్ ప్లాజా వద్ద 32 కిలోల ఎండు గంజాయిని మునిపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మునిపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు సంఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి రాజేష్ నాయక్, సిసిఎస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టగా బొలెరో వాహనంలో డ్రైవర్ వెనకాల సీట్‌లో ప్రత్యేకంగా అమర్చిన విభాగంలో ఎండు గంజాయిని గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రవాణా చేస్తున్న వాహనంతో పాటు మరో రెండు పైలెట్ వాహనాలను స్వాధీనం చేసుకుని ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ కొండాపూర్ సీఐ వెంకటేశ్,, ఎస్సై రాజేష్ నాయక్, సిసిఎస్ ఎస్సై శ్రీకాంత్, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

కాలువ కుంటలను పరిరక్షిస్తాం

కబ్జాదారులపై కేసు నమోదు చేస్తాం

నవతెలంగాణ-రామచంద్రాపురం:







నవతెలంగాణ దినపత్రికలో గురువారం ప్రచురితమైన తెల్లాపూర్ 'జీ ' బ్లాక్ లో కబ్జాల పర్వం అనే వార్తకు అధికారుల నుంచి స్పందన వచ్చింది. తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రామస్వామి, ఏఈ సంతోషిని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రాథోడ్, సర్వేయర్ రాంభద్ర, తెల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు తెల్లాపూర్ జీ బ్లాక్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన కాలువలు నాళాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. కబ్జాదారులు వేసిన పైపులను, కట్టడాలను వెంటనే తొలగించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. రెవెన్యూ ఇరిగేషన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు సమన్వయంగా ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మార్పును అందిపుచ్చుకోండి

వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులకు ప్రొఫెసర్ కరుణాకర్ సూచన

నవతెలంగాణ-పటాన్ చెరు





పరిశ్రమ 5.0 దిశగా పయనిస్తున్న ఈ తరుణంలో వ్యాపార ప్రక్రియల డిజిటలైజేషన్ అపారమైన మార్పులకు గురైందని, ఆ మార్పును అందిపుచ్చుకుని విజయ తీరాలను చేరుకోవాలని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) సెంటర్ ఫర్ కేస్ స్టడీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.కరుణాకర్‌బ సూచించారు. జీఎస్బీలోని మార్కెటింగ్ విభాగం ఆధ్వర్యంలో 'వ్యాపార వృద్ధి కోసం సామాజిక-వాణిజ్యంలో కృత్రిమ మేధస్సును ప్రభావంతంగా వినియోగించడం' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ)ని గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్ సహా ఆటోమేషన్, రోబోటిక్స్ సాంప్రదాయ వ్యాపార నమూనాలను సమూలంగా మారుస్తున్నాయన్నారు. ఆయా అంశాలపై మంచి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యవస్థాపకులు, వ్యాపార నాయకులు, మార్కెటర్లు, మేనేజర్లు, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా, అనధికారిక రంగాలలో పనిచేస్తున్న వారితో సహా విభిన్న వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ యాజమాన్య వికాస కార్యక్రమాన్ని రూపొందించారు. ఏఐ వారి సామాజిక-వాణిజ్య వ్యూహాలను ఎలా విప్లవాత్మకంగా మార్చగలదో, సంబంధిత సంస్థలలో స్థిరమైన వృద్ధిని వారు ఎలా సాధించగలరో ఈ కార్యక్రమంలో వివరిస్తారు. వ్యాపార కార్యకలాపాలను వృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగనున్నది. ఇందులో పాల్గొన్న వారికి ఆయా అంశాలపై విస్తృత అవగాహన ఏర్పరచడమే గాక, ఇతర సంస్థల ప్రతినిధులతో పరిచయాలు పెంచుకోవడానికి కూడా ఉపకరిస్తోంది. ఈ ప్రారంభోత్సవంలో ఎండీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ యు.దేవీప్రసాద్, మార్కెటింగ్ చైర్ డాక్టర్ దేవిక రాణి శర్మ, పలువురు అధ్యాపకులు, దాదాపు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రైతు భరోసాకు చివరి అవకాశం



నవతెలంగాణ-న్యాల్‌కల్
మండల రైతులందరు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకునుందుకు శుక్రవారం చివరి గడువు అని మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ తెలిపారు. రైతు భరోసాకు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కొత్త పాస్ బుక్ రైతులు 600 దరఖాస్తులు వచ్చాయని ఏవో తెలిపారు. రైతు భరోసాకు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఫామ్ జతపరిచి తమ క్లస్టర్ ఏఈవోలకు అందజేయాలన్నారు. ఆయా క్లస్టర్లలో చాల్కి, హద్నూర్, ముంగి, రైతు వేదికలో కొత్త పట్టాదారు రైతులు రైతు భరోసా దరఖాస్తు చేసుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు శరవేగంగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. ఏఈఓ లు నాగేష్, సాయిలు, సాయికిరణ్ రెడ్డి, రైతులు ఉన్నారు

స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు





కలెక్టరేట్ లో సంస్మరణ దినోత్సవం.

నవతెలంగాణ-సంగారెడ్డి : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సంస్మరణ ను శహీద్ దివాస్ గా పాటిస్తు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం ను నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ పద్మజ రాణి మాట్లాడుతూ దేశానికి గాంధీ మహాత్మా అందించిన త్యాగాన్ని సిద్ధాంతాలను స్మరించుకునే రోజు అని ,జనవరి 30 శహీద్ దివాస్ గా పాటిస్తున్నారని అన్నారు . గాంధీజీ సిద్ధాంతాలు భారతదేశానికి మాత్రమే కాదు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. చూపిన మార్గాలు ఈనాటికీ సమాజానికి అవసరమని అన్నారు .అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పరమేష్ , జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జోగిపేట
జోగిపేట్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జోగిపేట ఎక్సైజ్ ఎస్సైలు సందీప్ రెడ్డి, విజయ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, మండల నాయకులు. గంగా గౌడ్, నరేందర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది. కృష్ణ ,శ్రీధర్, రాజకుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభు మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సదాశివపేట
సదాశివపేట పట్టణంలోని ప్రభు మందిర్‌లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గురువారం ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కోడూరు రమేష్, గడిల సుధీర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, శాతాని శ్రీశైలం, విజయ్ కుమార్ యాదవ్, మనోహర్, పవన్, బాబి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు నరికే కూలి మృతి



నవతెలంగాణ-మనూర్
ఉపాధి కోసం చెరుకు నరకడానికి వలస వెళ్లిన కూలి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం లోని డోన్గావ్ తండా కు చెందిన చౌవన్ (55) మృతి చెందాడు. చెరుకు నరకి ఎడ్ల బండి నింపుకొని లారీ వద్దకు తోలుకొంటూ వస్తుండగా ప్రమాద వాసత్తు బండి కింద పడగా ,అతని పై నుంచి బండి వెళ్ళింది. అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించాగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతునికి ముగ్గురు కుమారులు ఐదుగురు కుమార్తెలు భార్య ఉన్నారు. కూలి పని చేసుకొని బ్రతికే కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో తోటి వలస కూలీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తండా వాసులు కోరుచున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న రత్నపూర్ గ్రామపంచాయతీ



నవతెలంగాణ-న్యాల్‌కల్
రత్నాపూర్ గ్రామపంచాయతీ దశాబ్దాల భవనం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రత్నాపూర్ గ్రామంలో పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడం గ్రామ సమావేశాలు పరిపాలన నిర్వహణ నిత్యం తప్పని ఇక్కట్లు ఎదుర్కొంటామని స్థానిక ప్రజలు మండిపడ్డారు. రెండు సంవత్సరాల పైగా పంచాయతీ భవనం పగుళ్ళు ఏర్పడి ప్రమాదంలో స్థితిలో మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజా సౌలభ్యం మెరుగైన పాలన కొరకు నూతన పంచాయతీ భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కర్నాటక సరిహద్దు మారుమూల గ్రామమైన రత్నాపూర్ పంచాయతీపై మండల అభివృద్ధి అధికారుల పర్యవేక్షణ లోపం కొరవడింది. జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరారు

రేజింతల్‌లో ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు

నవతెలంగాణ-న్యాల్‌కల్
రేజింతల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనం మంజూరైనట్లు పంచాయతీరాజ్ డిఈ మల్లేశం పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి రూ.20 లక్షల నిధులు హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి మంజూరు అయిందని, మార్కింగ్ చేసి పనులు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు ..

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరిట ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటితో 420 రోజులు పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గాంధీ కలలోకి వచ్చి కనువింపు కలిగించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేరిచే దిశగా అడుగు వేయించాలని వినతి పత్రం సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి నాయకులు రాము, అఖిల్ లక్ష్మణ్, ప్రకాష్, కుమార్ నాయక్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్
ఆర్టీసీ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ డిపో వద్ద రోడ్డు రవాణా భద్రత మహోత్సవాలు గురువారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన డిపో మేనేజర్ మల్లేశం వహించారు. ముఖ్యఅతిథిగా పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై డిపో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ.. యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లకు సన్మానించా రు. డిపో అభివృద్ధికొరకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.. డిపోకు ఒక బోరు మోటారు అలాగే సిసి కెమెరాలు మంజీరా వాటర్ కనెక్షన్ అలాగే మంగళ్పేట నుంచి డిపో వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కార్మికులు కోరారు. అలాగే చాలీచాలని జీతాలతో పెరిగిన ధరలతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, రేషన్ కార్డులు మాకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కార్మికులు కోరారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. డిపో మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ.. డ్రైవర్ కండక్టర్ల కొరత ఉందని కొంతమంది డ్రైవర్స్, కండక్టర్లను రిక్రూట్మెంట్ చేయాలని ఎమ్మెల్యేను డిఎం కోరారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో దారం శంకర్ సెట్ రమేష్ చావన్, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఆర్టిసి అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు మెకానికల్, ఇంజనీర్ దశరథరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందలాల్, ఆఫీస్ సూపర్డెంట్ ప్రవీణ్ కుమార్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్, సత్యనారాయణ, ఎస్ డి ఐ విట్టల్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

చిరుధాన్యాలని గిరిజనులు దైవంగా భావిస్తారు

డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి దివ్య

నవతెలంగాణ-జహీరాబాద్ : గిరిజనులు నాటి నుండి చిరుధాన్యాలనే దైవంగా భావించి పంటలు నాటేటప్పుడు కోతకు వచ్చినప్పుడు ప్రత్యేక పూజలు నిర్వహించడం వారి ఆనవాయితీ అని డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి దివ్య అన్నారు. గురువారం జహీరాబాద్ మండలంలోని అర్జున్ నాయక్ తండాలో పాత పంటల జాతర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తండాకు చెందిన శాంతి భాయ్ బృందంతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గిరిజనులు వారి సాంప్రదాయ ప్రకారం నృత్యాలు నిర్వహించి పాత పంటల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్ వినయ్ కుమార్ సంఘం సభ్యులు మాణిక్యం, నరసమ్మ, రోజమ్మ, చిన్న నర్సమ్మ, చంద్రమ్మ ,అల్గోల్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-సదాశివపేట
కాంగ్రెస్ సమర్థ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు.., ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు.. అంటూ గాంధీని వేడుకున్నారు. గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించిందన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పి ఎ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులు, చీల మల్లన్న, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్, సుధీర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసిలు సత్యనారాయణ, భాస్కర్, సుధాకర్, మాధవరెడ్డి, అహ్మద్, మాజీ కౌన్సిలర్లు సాతాన్ని శ్రీశైలం, ఆకుల శివకుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్
బాపు ఆశయ సాధన కోసం ఆయన బాటలో అందరు నడవాలని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ వద్ద గల మహాత్మ గాంధీవిగ్రహానికి ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీ అన్నారు. దేశానికి గాంధీ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరినీ ప్రభావితం చేసిన ఏకైక వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు గుండప్ప , రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజీమ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, జహీరాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరూ రాథోడ్ ,నాయకులు ముర్తుజా, తులసి, చంద్రయ్య, బరూర్ దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి









నవతెలంగాణ-గుమ్మడిదల
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి నక్క వెంకటేష్ గౌడ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అనుసరిస్తూ దేశ ప్రజలందరినీ ఏకతాటిపై నడిపి అఖండ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు సంక్షేమ పథకాలను 40 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా కార్యచరణ చేపట్టాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారికి సదానంద రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, కాలగంటి రవీందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, మంద భాస్కర్ రెడ్డి, గడ్డం హనుమంత్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, తదితరులున్నారు

నవతెలంగాణ-మనూర్.
నాగల్గిద్దా మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ రావ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్
అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసన జాతిపిత మహాత్మా గాంధీ అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజగోపాల్ అన్నారు. సత్యం అహింసలను మార్గాలుగా ఎంచుకొని మన దేశానికి స్వాతంత్రం సాధించిన వీరుడు.. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ద్వారా భరతమాత దాస్య సుంకెలాలను తెంచిన మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 76వ వర్ధంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం పురపాలక సంఘం కార్యాలయంలోని విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెజిటకం రాజగోపాల్ , ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ , కర్నెకోటి బాలచందర్, సహాయ కార్యదర్శులు గంటాజి రాజగోపాల్, తులసీదాస్ గుప్తా, కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షులు యెల్గోయి శ్రీకాంత్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు...

నవతెలంగాణ-జోగిపేట
జోగిపేటలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. స్థానిక జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గోహెర్ అలీ, చిట్యాల మధు, అబ్బాస్ అలీ, అనిల్ కుమార్, సైలాన్, చోటు ఖాన్, రాజు, నవీన్, అనిల్, అక్బర్, పాజిల్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వట్పల్లి
మండల కేంద్రమైన వట్టిపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించాలన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంద్రమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డ్ ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకాలు లోప భూయిష్టంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకే ఆత్మీయ భరోసా మంజురవుతుందని బిఆర్ఎస్ కార్యకర్తలకు అధికారులు మంజూరు ఇవ్వడం లేదని ఆరోపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి బసవరాజ్ మాజీ ఎంపిటిసి శివాజీ రావు ప్రకాశం గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోం

మీకు దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయండి



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్
వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోమని, దమ్ముంటే ప్రజా సమస్యల మీద పోరాటం చేయమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యేకు సవాల్ చేశారు.. స్థానిక క్యాంప్ ఆఫీసులో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్లు త్రాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం మా ప్రభుత్వం అమలు చేస్తుందని నారాయణఖేడ్ డిపోకు అదనంగా 27 బస్సులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు.. కాంగ్రెస్ రాగానే కరెంటు పోయింది అని బురదజల్లే కార్యక్రమం టిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని అన్నారు డిస్కంలో 25వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.. అందుకే మీకు ఇంటికి పంపించారని అన్నారు.. స్థానిక ఎన్నికల్లో కూడా మీకు ఇంటికి పంపించే కార్యక్రమం చేస్తారని అన్నారు. 10 సంవత్సరాలు ప్రజలు మీకు అధికారమిస్తే ప్రజలకు ఏం చేయలేదని మండిపడ్డారు అందుకే మీకు ప్రజలు ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని అన్నారు.. వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోమని మండిపడ్డారు. మీకు దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. పది సంవత్సరాలు పాలించి ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేశారని అన్నారు. 20 కోట్లతో ఇండోర్ స్టేడియం కేటాయించడం జరుగుతుందని, ఐటిఐ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక క్లాక్ టవర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణా రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తి అయినా ఇచ్చిన 420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డి బీ. నాగభూషణం, నాయకులు చేపల వెంకటేశం, పుర సంతోష్, మొగులయ్య, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, బాబా ఖాన్, సల్మా , ఎర్ర గొల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యాసంగిలో 3 వేల ఎకరాలకు సాగునీరు

- జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జోగిపేట
యాసంగి సీజన్లో రైతుల కోసం 3 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తాలెల్మ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సాగుకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. యాసంగిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని నీటిని దిగువకు వదిలామన్నారు. దీంతో రైతులు సాగు పనులు ముమ్మా రం చేసుకోవాలన్నారు. దీని ద్వారా తాలెల్మ, గడి పెద్దాపూ ర్, కన్సన్పల్లి, కెరూర్, మన్సాన్పల్లి, కుసంగి వెంకట్ రెడ్డి తదితర గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. నీటి విడుదల పట్ల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నార న్నారు. రైతులందరికీ ఇదివరకే రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తాలేల్మ ఎత్తిపోతల పథకం చైర్మన్ జి. లింగా గౌడ్, ఇరిగేషన్ ఈఈ జై భీమ్, ఏ ఈ మజార్, తలేల్మా మాజీ సర్పంచ్ గంగాధర్ అశోక్, మాణిక్యం గౌడ్, నాయకులు శివరాజ్, మధుసూదన్ రెడ్డి, యూసుఫ్, వెంకట్ రెడ్డి, వీర్ మల్లప్ప, వైద్యనాథ్, మహిపాల్, నరసింహారెడ్డి, నాగభూషణం, అంజన్న, ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ తోట పరిశీలించిన డాక్టర్ లక్ష్మణ్



నవతెలంగాణ-జహీరాబాద్
జహీరాబాద్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యువ పారిశ్రామికవేత్త రమేష్ రెడ్డి బసంతాపూర్ తన ఆధునిక తోటివనం (హార్టికల్చర్) విధానాలతో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పరిశీలించారు. గురువారం సాయంత్రం జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని డ్రాగన్ ఫ్రూట్ తోటను ప్రముఖ రాజకీయ నేతలు సందర్శించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నేతృత్వంలో, చెవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజి రెడ్డి, సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోదావరి, మరియు జైపాల్ రెడ్డి (మాజీ డిసిసిబి చైర్మన్), గొల్ల భాస్కర్, విజయేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి (జాగృతి), జగన్ (కన్వీనర్), శ్రీనివాస్ గౌడ్, అరుణ్, పూల సంతోష్, జీవన్ జైన్ తదితరులు హాజరై రమేష్ రెడ్డి ఆధునిక వ్యవసాయ విధానాలను గమనించారు. ఈ సందర్భంగా నేతలు రమేష్ రెడ్డిని అభినందిస్తూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త పంటల సాగు, ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ , ఆఫ్-సీజన్‌లో వాల్మెలన్ సాగుపై ఆయన కృషిని ప్రశంసించారు. పరిశోధనాత్మక వ్యవసాయ విధానాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మారుస్తాయని, అలాగే దేశాన్ని అధిక విలువ గల పంటలలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే దిశగా ఈ రకమైన నూతన ప్రయోగాలు ఎంతో అవసరమని అభినందించారు.

మల్గిలో ముగిసిన బోనాల పండుగ



నవతెలంగాణ-న్యాల్ కల్
కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మల్గిలో గ్రామ దేవతల బోనాల పండుగ అంగరంగ వైభవంగా ముగిసింది. గ్రామ పురవీధుల గుండా ఉరడమ్మ లక్ష్మీ మాత లింగమయ్య దేవతలకు నైవేద్యాలు సమర్పించి ఊరేగింపుగా డప్పు చప్పులతో భక్తి పాటలతో గ్రామదేవతల వద్దకు చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయింది. మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాలకు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల సమీప గ్రామాల భక్తులు తరలివచ్చారు. ఈ పండుగలో తాజా మాజీ సర్పంచ్ జె. మారుతి కురుమ, ఆలయ కమిటీ సభ్యులు సిద్ధారెడ్డి, భూమారెడ్డి, విట్టల్, రాజు యువకులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విదేశీ ప్రయాణం ముగించుకున్న విద్యార్థికి అభినందనలు

నవతెలంగాణ-న్యాల్ కల్
ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్ యూకే విదేశీ ప్రయాణం ముగించుకొని .. కోహీర్ మండల రాజనెల్లి మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి చెనురాజ్ తిరిగి స్వగ్రామానికి వచ్చారు. విద్యార్థి రావడం పట్ల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికి అభినందించారు.



లింగోజీగూడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీఓ (స్పందన లోగో పెట్టాలి)

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-శివ్వంపేట

ఎన్నో ఏండ్లుగా నిర్మాణానికి నోచుకోని లింగోజీగూడ అంగన్వాడీ భవనాన్ని త్వరగా చేపట్టాలని "లింగోజీగూడలో అంగన్వాడీ భవనాన్ని నిర్మించండి" అనే శీర్షికన ఈ నెల 27న నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఐసీడీఎస్ అధికారులు గురువారం లింగోజీగూడలో అంగన్వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ నర్సాపూర్ సెక్టార్ సీడీపీఓ హేమభార్గవి, మండల సూపర్‌వైజర్ సంతోష సందర్శించి, కేంద్రం ప్రస్తుత పరిస్థితిని, నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. ఐసీడీఎస్ నిధులతో చేపట్టిన అంగన్వాడీ నూతన భవన నిర్మాణ పనులు ఎందుకు అర్ధాంతరంగా ఆగిపోయాయి, గుత్తేదారు ఎవరనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన పనుల వివరాల గురించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంధ్ర కవిత, హెల్పర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- జిల్లా ఎన్నికల అధికారి



నవతెలంగాణ-మెదక్

ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా మెదక్ - నిజామాబాద్- అదిలాబాద్ -కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్‌కు సంబంధించి సంబంధిత ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికలకు సంబంధించిన తేదిలను, నియమ నిబంధనలను తెలియజేశారు. మెదక్ జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ ఆదేశాలను పాటించాలని కలెక్టర్ మెదక్ రాహుల్ రాజ్ వెల్లడించారు.

మహనీయుల పాత్ర మరువలేనిది

- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ- మెదక్

మహనీయుల పాత్ర మరువలేనిదని మెదక్ జిల్లా ఎస్పీ విజయకుమార్ రెడ్డి అన్నారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలు కొనియాడాలని పిలుపునిచ్చారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్, పోలీస్ అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల అమరవీరులు త్యాగాలను స్మరిస్తూ వారి ఆత్మ శాంతి కలగాలని కోరారు. తేదీ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా పోలీస్ స్టేషన్ల లో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్ ఏ ఆర్ డి ఎస్ పి రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇప్పటి వరకు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం
- ముఖ్యమంత్రి రేవంత్‌కు బుద్ధి వచ్చి హామీలను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని, ప్రభుత్వం వచ్చి 420 రోజులైనా ఇప్పటి వరకు 10 శాతం కూడా అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి వచ్చి వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ అధిష్టానం, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడి ఇచ్చిన పిలుపుతో మండలంలోని ప్రతి గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. మండలంలోని కాళ్ళాకల్ గ్రామంలో గాంధీ విగ్రహానికి మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 420 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో ఉందన్నారు. కనీసం ఆరు గ్యారెంటీలను సైతం అమలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇచ్చిన హామీలలో 10 శాతం కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే 420 ప్రభుత్వం అనే విదంగా తయారైందని ప్రజలను మోసగించి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు గుర్తుకు వచ్చి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి చింతల శ్రీలత ఆనంద్, సర్పంచ్ పూల అర్జున్, అంజనేయులు, బడికోలు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, అంజనేయులు, పంజా భిక్షపతి, మంచ శ్రీరాం, టివిరావ్, కుంట రాజు, శ్రీనివాస్గౌడ్, ఆజం, సత్యనారాయణ, కూచారంలో దాసరి నరేష్ ముదిరాజ్, నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్, అర్కల రమేష్, అనంతారం వీరేష్‌గౌడ్, నాయిని నందుగౌడ్, తేరు సుధాకర్, నరేష్‌గౌడ్, మురళి, శంకర్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు తుది నేడే తుది గడువు

- మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31తో గడువు ముగుస్తుందని అర్హులైన రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడి సహయ పథకం 2024, 2025 సంవత్సరానికిగాను 1 జనవరి 2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్ కాపి, ఆదార్ కార్డు, బ్యాంక్ సేవింగ్ ఖాతా బుక్కు జిర్యాక్స్, పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంతో స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏఈవోలకు అందజేయాలని సూచించారు. 1 జనవరి 2025 నాటికి భూభారతి ధరణి పోర్టల్‌లో డిజిటల్ సంతకం అయిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గతంలో రైతు భరోసా వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన రైతులు ఈ నెల 31 చివరి తేదీ కావడంతో రైతులు త్వరగా దరఖాస్తు చేసుకుని రైతు భరోసా పథకంతో లబ్ది పొందాలని వ్యవసాయ అధికారిణి స్రవంతి సూచించారు.

తిరుమల స్వామిని దర్శించుకున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్



నవతెలంగాణ-నిజాంపేట

మండలం చల్మెడ గ్రామంలోని శ్రీ తిరుమల స్వామి దేవాలయాన్ని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తిరుమల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ స్టార్ స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ నరేందర్ , ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్సై విజయ్ సిద్ధార్థలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన బౌరంపేట ముత్తమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మరణించిన విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న ఆమే అంత్యక్రియల కోసం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తన స్వంతంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, కములయ్యగారి వెంకటేష్, బిజిలీపురం సత్తయ్య చేతులమీదుగా బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ముత్తమ్మ అనారోగ్యంతో మరణించడం విచారకరమని ఆమె కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తామన్నారు. ఆర్థిక సహకారం అందించిన నవీన్ గుప్తకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లస్కర్ ఆంజనేయులు, పెద్దకోళ్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవించాలి



నవతెలంగాణ- మెదక్

స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవించాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి అమర వీరుల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరుల జ్ఞాపకార్థం రెండు నిముషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మౌనం పాటించిన కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు అదనం కలెక్టర్ నగేష్.

అమలుతోకి వచ్చిన ఎన్నికల కోడ్, ఫ్లెక్సీల తొలగింపు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరుగుతున్న సందర్భంగా ఎన్నికల కోడ్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారులు రోడ్డుపై ఉన్న ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. రోడ్లపై కానీ ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాని ఎలాంటి ఫ్లెక్సీలు ఉండకూడదని అందుకోసమే ఫ్లెక్సీలు తొలగిస్తున్నామని గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు .

పేరుకే పాలకవర్గం

- పెత్తనం ఇద్దరు ముగ్గురుదేనట!
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కొంతమంది డైరెక్టర్లు



నవతెలంగాణ-నిజాంపేట:

పేరుకే చల్మెడ తిరుమల స్వామి ఆలయ పాలకవర్గం పెత్తనం మొత్తం ఇద్దరు ముగ్గురు చేతిలోనే ఉందని ఆలయ పాలకవర్గ పలువురు డైరెక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో పురాతన చరిత్ర కలిగిన శ్రీ తిరుమల స్వామి ఆలయ కమిటీ ఏర్పాటు దాదాపు ఐదు నెలలు అవుతుంది. ఆలయానికి సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు జరిగినా తమకు ఎలాంటి సమాచారం పాలకవర్గము ఇవ్వడం లేదని పలువురు డైరెక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతదానికి పాలకవర్గంగా తమను ఎన్నుకోవడం ఎందుకని, దీనికి ఈవో కూడా ఏలాంటి సమాచారం ఇవ్వడం లేదంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పాలకవర్గంలోకి తమను తీసుకొని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని చిరుత మృతి

నవతెలంగాణ-నార్సింగి: గుర్తు తెలియని వాహనం ఢీ కొని చిరుతపులి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 వల్లూరు నర్సరీ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు, అటవీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 7:30 గం,, ప్రాంతంలో రోడ్డు దాటుతున్న చిరుతను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ సిబ్బందితో పాటు సంఘటనా స్థలానికి చేరుకుని చిరుత మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని, ప్రమాదం వల్ల రహదారి పై ట్రాఫిక్ జామ్ అయి నిలిచి పోయిన వాహనాలను పంపించి ట్రాఫిక్‌ను సరి చేసారు. అటవీ అధికారులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి అటవీ అధికారులు చేరుకుని దర్యాప్తు చేసారు. అనంతరం రామాయంపేట రేంజ్ అటవీ అధికారి మాట్లాడుతూ రోడ్డు పై నుంచి అటు పక్కకు దుంకుతున్న సమయంలో లారీ ఢీ కొట్టడంతో చనిపోయినట్లు కనిపిస్తుందన్నారు. చనిపోయింది మగ చిరుత అని వయస్సు 7 నుంచి 8 సం. ఉండి బరువు 40 నుంచి 50 కిలోలు ఉన్నట్లు తెలిపారు. మృత దేహాన్ని వల్లూరు అటవీ గెస్ట్ హౌస్‌కు తరలించి, వెటర్నరీ వైద్యుని చేత పోస్ట్ మార్టం నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.





అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం......

- మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ.



నవతెలంగాణ-శివ్వంపేట

కళ్ళబొల్లి మాటలతో ఒకటికి రెండిస్తామని అబద్దపు మాటలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడుతామని ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉన్న రైతుబందును, రైతుబీమాను నిర్వీర్యం చేస్తున్న 420 ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఎదుల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో రైతులం దరు కూడ వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటారని ఆలోచించిన మాజీ సీఎం కెసిఆర్ రైతుబంధు సాయం అందించి అన్నదాతలను ఆదుకుంటే, 420 ప్రభుత్వమొచ్చి హామీలను అమలు చేయకపోగా, ఎప్పటిక ప్పుడు తేదీలు పెడుతూ, దేవుళ్ళపై ఒట్టేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. హామీలు అమలు చేసేదాకా గులాబీ బాస్ కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండురంగం, యాదిరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానివి 420 హామీలు 420 రోజులు



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సరిగ్గా జనవరి 30 వరకు 420 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందిస్తూ 420 రోజులు 420 హామీలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా లేని నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లంబ రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రైతు భరోసా

- మొదట మండలానికి ఒక గ్రామానికి భరోసా
- రైతులు ఎలాంటి అపోహాలు నమ్మొద్దు



నవతెలంగాణ-నిజాంపేట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో భాగంగా మొదటగా రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఒక రెవెన్యూ గ్రామానికి మాత్రమే రైతు భరోసా డబ్బులు పడ్డాయని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గల రైతు వేదికను ఆయన సందర్శించి మాట్లాడారు.. రైతులు ఎవరు ఆందోళన చెంది రైతు భరోసాపై ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ప్రభుత్వం మార్చి 31 నాటికీ అర్హత గల ప్రతీ రైతు ఖతాలో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయన్నారు. ముందుగా మండలనికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసారని ఎంపిక ఐన గ్రామాల్లో మాత్రమే ముందుగా డబ్బులు జమ అయ్యయన్నారు. అలాగే నూతనంగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా 723 దరఖాస్తు లు ఉండగా 491 మంది రైతుల దరఖాస్తులు అందినయన్నారు. ఇంక 232 మంది రైతులు దరఖాస్తులు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి, ఏఈఓ లు శ్రీలత, మౌనిక, రమ్య రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోం

నవతెలంగాణ-నర్సాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ లు అన్నారు, గురువారం వారు నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటే గా అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ ఎస్ నాయకులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్ర ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఎమ్మెల్యే సునీత రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి నియోజకవర్గంలో మంచి పేరు ఉందన్నారు. ఓటమి చెందిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్నా రని గుర్తు చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పై, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నాయకులు రషీద్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు అజ్మత్, శివ ప్రసాద్ గౌడ్, నరేష్, రాజశేఖర్ గౌడ్, సతీష్ గౌడ్ ఉన్నారు.



ఓ మహాత్మా ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్లు తెరిపించు

- ఈ దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపించు



నవతెలంగాణ-మెదక్ టౌన్

జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్బంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు జగపతి కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు నాయకులతో కలసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు జనవరి 30 నాటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కాబట్టి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఓ మహాత్మా మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించామని, సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. అయితే అబద్దపు 0హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ 0రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలు చేసే తెలివినివ్వాలని కోరుతూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో-కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు బీమరి కిషోర్ కుమార్, జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, రబీ దివాకర్, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ప్రభు రెడ్డి, మోచి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియామవళిని అమలు చేయాలి



నవతెలంగాణ-శివ్వంపేట

శాసనమండలి ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో మండలంలో ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఖచ్చితంగా అమలు చేయాలని తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వెలువడనున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సజావుగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు కూడ చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో నర్సరీల ఏర్పాటు,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై ఆయన సమీక్షించారు. గ్రామాలలో పరిశుభ్రత, పన్నుల వసూలు, రికార్డుల నిర్వహణ గురించి ఎంపీడీఓ నాగేశ్వర్ పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మంద స్వామి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ వర్ధంతి సందర్బంగా మండల కేంద్ర గ్రామ పంచాయతీ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు జీవన్‌లు మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలకు 420 రోజులు పూర్తి అయ్యాయని, నేటికీ పథకాలు మాత్రం అమలు పరచలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని వాగ్దానాలను నేర వేర్చే లా కాంగ్రెస్ పార్టీకి జ్ఞానోదయం కలిగించాలని గాంధీజీకి అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాజీ వార్డు సభ్యులు ఫరీద్, గణేష్, నాయకులు యేమికె నారాయణ, ముజీబ్, రోమాల రాజు, రాజశేఖర్, సిద్ది రెడ్డి, సిద్దా గౌడ్, వేణు, బోండ్ల స్వామి, బాలరాజు ఎర్ర కుమార్ పాల్గొన్నారు.



ఐటీసీ బంగారు భవిష్యత్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- తూప్రాన్ ఎంపీడీవో కె.శేషాద్రి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో ఐటిసి బంగారు భవిష్యత్తు సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో కె.శేషాద్రి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐటిసి బంగారు భవిష్యత్తు సంస్థ వారు ఘన, ద్రవ వ్యర్థపదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎస్.సతీష్, ఐటిసి మెంటర్స్ భగత్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

అజోల్లా జీవన ఎరువు పంటకు అనేక విధాలుగా మేలును ఇస్తుంది



నవతెలంగాణ-నార్సింగి

అజోల్లా జీవన ఎరువు పంటకు నత్రజని మాత్రమే కాక సేంద్రీయ కర్బనం, పొటాషియం అంద చేస్తుందని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ పేర్కొన్నారు. గురువారం విజృంభణ మండల కేంద్రంలో క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అనంతరం అజోల్లా జీవన ఎరువుపై రైతులకు అవగాహన కల్పించారు. అజోల్లా జీవన ఎరువు ఫెర్న్ జాతి మొక్క అని, ఈ మొక్క నీటిపై తేలియాడుతూ వరి పొలంలో పెరుగుతుందని, దీని ఆకులు అనాబీనా అనే సైనో బాక్టీరియాకు ఆశ్రయం కల్పించి నత్రజనిని తెస్తాయని, భూమి భౌతిక గుణాలని, సారాన్ని పెంచుతాయని తెలిపారు. అజోల్లా జీవన ఎరువు వాడే విధానం గురించి వివరిస్తూ పది కిలోల అజోల్లా జీవన ఎరువు ఒక ఎకరంలో వెదజల్లి 15-20 రోజులు నీటిపై బాగా పెరగనివ్వాలని, అనంతరం నీటిని తొలగిస్తే మూడు నుంచి నాలుగు రోజులలో కుళ్లిపోయి నైట్రోజన్‌తో పాటు ఇతర పోషకాలను మొక్కలకు అందిస్తుందని వివరించారు. అవకాశం ఉన్న రైతులు అజోల్లాను పచ్చ రొట్ట ఎరువుగా పెంచి, దమ్ములో కలియదున్నితే ఇంకా మంచి ఫలితాన్ని ఇస్తుందన్నారు. చిన్న చిన్న తొట్టెలలో అజోల్లాను పెంచి, బయటకు తీసి ఎండ బెట్టి పొడిగా చేసి పశువుల దానాలో కలపి పశువులకు పెట్టడం వల్ల పాల ఉత్పత్తి బాగా పెరుగుతుందని, కోళ్ళకు దానాగా ఇస్తే రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. రైతులకు అజోల్లా జీవన ఎరువుపై సమాచారం కావాలన్నా, సందేహాలున్నా మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శుక్రవారం | 31 జనవరి 2025 | www.navatelangana.com

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ సమావేశం గురువారం మండల కేంద్రంలో జరిగింది. సమావేశంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు ఎప్పటిలాగే ఉన్నాయని, మార్పు తీసుకోస్తా అన్న కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు కలలాగానే మారిపోయిందన్నారు. ఏడాది కాలం గడిచిన విద్యాశాఖ మంత్రి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దొరకలేదా అని ప్రశ్నించారు. విద్యా రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. రాబోయే రోజులలో విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తామని, విద్యారంగం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్, తాడూరి భరత్ కుమార్, నాయకులు ప్రశాంత్, భరత్, రాకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏవో రెహమాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షల ప్రారంభం కానున్న నేపథ్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యార్థులపై ఒత్తిడి చేయకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమయ్యేటట్లుగా చూడాలన్నారు. జిల్లాలో ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరిగిన ధర్మసమాజ్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి బి రాజు జిల్లా నాయకులు చెంచల ఎల్లన్న పాల్గొన్నారు.

ములుగు నూతన తహసిల్దార్‌గా ఆరిఫా



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి గురువారం బదిలీపై మర్కుక్ మండల తహసీల్దార్‌గా వెళ్ళగా, మర్కుక్ మండల తహసీల్దార్ ఆరిఫా బదిలీపై ములుగు మండల తహసీల్దార్‌గా గురువారం బాధ్యతలు తీసుకున్నారు.

మర్కుక్ తహసీల్దారుగా ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన తహసీల్దారుగా కె.ప్రవీణ్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ములుగు తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన ఆయన బదిలీ పై మర్కుక్ కు వచ్చారు. మర్కుక్ తహసీల్దారుగా విధులు నిర్వహించిన షేక్ ఆరిఫా ములుగు తహసీల్దారు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయ సిబ్బంది ఆయనకు పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. తహసీల్దారు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మర్కుక్ మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తాన్నన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐలు యాదగిరి, శ్రీధర్, కుమార్,భాను, ప్రసాద్, స్వామి, తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం అని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన గడీల వజ్రమ్మ కు రూ.32,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును సిద్దిపేట కాంగ్రెస్ క్యాంప్ ఆఫీసులో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం క్యాలెండర్ ప్రారంభించిన రాజిరెడ్డి



నవతెలంగాణ-ములుగు

ఆల్ ఇండియా అగ్రికల్చరల్ స్టూడెంట్స్ అసోసియేషన్, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి విద్యార్థి సంఘం 2025 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ ఏ విజయ, విద్యార్థులు శివరాజ్ ,ప్రశాంత్ ,చంటి ,రాజు ,చికిల్ రెడ్డి ,అలేఖ్య ,హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎంపీ ఈటల రాజేందర్.



నవతెలంగాణ-గజ్వేల్

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్ బీజేపీ నాయకులు కలిసిన సందర్భంలో పై విధంగా అన్నారు. అంతేకాకుండా గజ్వేల్ మున్సిపాలిటీలో అన్ని వార్డులను గెలుపొందడంతో పాటు చైర్మెన్ పదవిని దక్కించుకోవాలని ఆయన అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు మాడ్గురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి సాయం పెంచండి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం సహాయ నిధి సాయం ప్రభుత్వం పెంచాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామం చెందిన బాలకిషన్ గౌడ్ ఆరోగ్యపరంగా ఏర్పడ్డ సమస్యలతో ఆసుపత్రికి ఖర్చులైనట్లు ఆయన చెప్పారు. సుమారు నాలుగు లక్షల వరకు ఖర్చు అయితే కేవలం రూ.45 వేలే ప్రభుత్వం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.ఆసుపత్రిలో రూ.లక్ష ఖర్చు అవుతే రూ. 50వేల వరకు ప్రభుత్వం అప్పట్లో చెల్లించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత సీఎం సహా నిధి చెక్కులు పేదలకు పెద్దగా సహాయం అందడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎంపీపీ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ నూతన కమిషనర్ గా మట్ట శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతల్ని స్వీకరించారు. హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం నుంచి దుబ్బాకకు బదిలీపై వచ్చారు. ఇదివరకు కమిషనర్‌గా పనిచేసిన కళ్యాణం రమేష్ కుమార్ దుబ్బాక నుంచి కామారెడ్డి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు.

అనాధాశ్రమంలో బియ్యం పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రజాహిత మానవ పరిరక్షణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలో అనాధ ఆశ్రమంలో పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మెన్ వడగన రమేష్ మాట్లాడుతూ..ప్రజాహిత మానవ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని దానిలో భాగంగా గురు సిద్దిపేటలో బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని అన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ స్టేట్ సెక్రటరీ అశోక్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

420 రోజులైనా హామీలు నెరవేరలే.



- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావటానికి 420 హామీలు ఇచ్చిందని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిందని అయినా ఆరు గ్యారెంటీ లతోపాటు 420 హామీలు నెరవేరలేదన్నారు. దీనిని నిరసిస్తూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కోర్టు సమీపంలో ఉన్న గాంధీకి వినతిపత్రం అందించారు. అదేవిధంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అసమర్ధ సీఎం ఉన్నాడని విమర్శించారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, మాజీ

గ్రామీణ నేపథ్యం... వ్యవసాయ పరిశోధనలపై ఆధిపత్యం

- ప్రభుత్వ పాఠశాల చదివి వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదిగిన పోశాద్రి







నవతెలంగాణ-నంగునూరు

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు. పనిలో అంకితభావం చిత్తశుద్ధి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఇష్టమైన రంగంలో అద్భుతాలు సృష్టిస్తారు. ఇందుకోసం అంది వచ్చిన అవకాశాలను చక్కగా వినియోగించుకుంటారు. మారుమూల గ్రామీణ ప్రాంతంలోని సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఈ యువకుని ప్రస్థానం దీనికి నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలలో చదివి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా, సహాయ ఆచార్యుడిగా పలు ప్రాజెక్టుల్లో కీలక పాత్ర పోషించిన ఈ యువకుడి ప్రస్థానం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్డీని అందుకున్న యువకుని ప్రస్థానం పై ప్రత్యేక కథనం...

నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన అచ్చిన పోశాద్రి ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్డీ పూర్తి చేసి గురువారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మహారాష్ట్రలోని మరఠ్వాడా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఆయన పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్ ప్యాక్డ్ ఫుడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వరించింది. గురువారం యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో పోశాద్రికి మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ డాక్టరేట్ పట్టా అందించారు. పోశాద్రి ప్రస్తుతం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సహాయ ఆచార్యుడు (అసిస్టెంట్ ప్రొఫెసర్)గా పని చేస్తున్నారు. పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్న పోశాద్రిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి

మగ్దుంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అచ్చిన మల్లయ్య పెద్ద కుమారుడైన అచ్చిన పోశాద్రి ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సహాయ ఆచార్యుడు (అసిస్టెంట్ ప్రొఫెసర్)గా పనిచేస్తూనే

బాపట్లలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సును చదివి 2007లో ఉత్తీర్ణులు అయ్యారు. 2007 జనవరి 1వ తేదీ నుంచి అదే సంవత్సరం జూన్ 7వ తేదీ వరకు ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ ఫుడ్స్ లో ఇంటర్న్ షిప్ చేశారు. జాతీయస్థాయి ఎంటెక్ ప్రవేశ పరీక్ష-2007 లో మొదటి ర్యాంకు సాధించారు. దీంతో మహారాష్ట్రలోని మరఠ్వాడా వ్యవసాయ విశ్వవిద్యాలయం(యూనివర్సిటీ)లో ఎంటెక్(ఫుడ్ టెక్నాలజీ) సీటు వచ్చింది. అక్కడ చదివిన పోశాద్రి 2009లో ఎంటెక్ (ఫుడ్ టెక్నాలజీ) పూర్తి చేశారు. అదే ఏడాది అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అయిన అంతర్జాతీయ సమశీతోష్ణ మండల మెట్ట పంటల పరిశోధన సంస్థ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్-ఇక్రిశాట్) శాస్త్రవేత్తగా ఎంపికై 2011 ఏప్రిల్ 30వ తేదీ వరకు పనిచేశారు. తర్వాత ప్రయివేట్ ఆహార పరిశ్రమ బాంబినో అగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో పరిశోధన, అభివృద్ధి మేనేజర్‌గా 2011 మే 1వ తేదీనుంచి 2013 మే 20వ తేదీ వరకు పని చేశారు. ఫుడ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సహాయ ఆచార్యుడు)గా 2013 సంవత్సరంలో ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యుడిగా సేవలు అందిస్తున్నారు. అక్కడ సహాయ ఆచార్యుడిగా పనిచేస్తూనే 2020వ సంవత్సరంలో పి.హెచ్ డి ప్రవేశ పరీక్ష రాశారు. ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించారు. దీంతో భారత వ్యవసాయ పరిశోధన మండలి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ మంజూరు చేసింది. మహారాష్ట్రలోని మరాఠ్వాడా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 2020 నుండి 2023 వరకు ఆయన పీహెచ్‌డీ చేశారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్ ప్యాక్డ్ ఫుడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గురువారం (ఈ నెల 23 వ తేదీన) యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

వివిధ ప్రాజెక్టుల నిర్వహణలో..

వ్యవసాయ పరిశోధనల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నిర్వహణలో పోశాద్రి పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ న్యూట్రి ప్లస్ నాలెడ్జ్ ప్రోగ్రాం ప్రాజెక్టుకు 2009 ఆగస్టు నుంచి 2011 ఏప్రిల్ వరకు సహ ఇంచార్జిగా వ్యవహరించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్), నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్‌లో ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇన్చార్జి ఆఫీసర్, డీడీవోగా 2015 జులై నెల నుంచి 2017 మే నెల వరకు పనిచేశారు. ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధి ప్రాజెక్టుకు సహ ఇన్చార్జిగా వ్యవహరించారు. పీఎం-ఎఫ్ఎంఈ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో డి ఆర్ పి లకు మాస్టర్ ట్రైనర్ గా 2020 నుంచి 2024 వరకు వ్యవహరించారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్, మొబైల్ ప్యాడి డ్రైయర్ కొనుగోలు కోసం 2024 ఖరీఫ్ సీజన్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుడి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీలో మెంబర్ ఇన్ ఎక్సపర్ట్ గా పని చేశారు.

ఆహార ఉత్పత్తుల అభివృద్ధిలో

ఫుడ్ ప్రాసెసింగ్, న్యూట్రిషన్-సెన్సిటివ్ అగ్రికల్చర్‌లో పరిశోధన, అభివృద్ధిలో 15 సంవత్సరాల అనుభవం ఉన్న డాక్టర్ అచ్చిన పోశాద్రి, స్నాక్స్, బేకరీ ఐటమ్స్, మిల్లెట్ మీల్స్, శిశు ఆహారాలు, పాస్తా, మిఠాయి, సిన్‌బయోటిక్ లలో వినూత్న ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేశారు. ఇక్రిశాట్‌లో అగ్రిబిజినెస్ ఇంక్యుబేషన్‌లో భాగంగా ఫుడ్ రీసెర్చ్ లాబొరేటరీని స్థాపించడంలో కీలకపాత్ర పోషించాడు. స్థిరమైన జీవనోపాధి కోసం ఆదిలాబాద్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)ద్వారా గిరిజన రైతులు, స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తి సంస్థ(ఎఫ్‌పిఓ)లలో ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతా

- ఎమ్మెల్సీగా మరొక సారి గెలిపించండి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 5 ఏండ్లు 10 నెలల కాలంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు అయ్యే వరకు అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. మెరుగైన పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం కృషి చేస్తానన్నారు. గురుకులాల పని వేళలను శాస్త్రీయబద్ధంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు, కేజీబీవి ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ ను వర్తింపజేసి సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. మిగిలినకాంట్రాక్టు లెక్చరర్ల హక్కుల సాధనకు పాటుపడతానన్నారు. కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థి వై. అశోక్ కుమార్‌కు నియోజవర్గ ఉపాధ్యాయ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, చేర్యాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తలారి కనకయ్య, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్ది పేటఅర్బన్

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా మహిళా సంక్షేమ సహకార అధికారి శారద, మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేటలో హాసిని టైలరింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన 30 మహిళలకు గురువారం ఆమె సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో సొంతంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకొని తాము నలుగురికి ఉపాధి కల్పించేలా ఎదగాలని సూచించారు. మహిళలకు ఉచితంగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వివిధ కోర్సులలో వారికి మెలికలు నేర్పిస్తున్న ట్రైనర్స్ ను అభినందించారు. మళ్లీ రెండవ బ్యాచ్ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. అనంతరం శిక్షణ కాలంలో పూర్తిచేసిన వివిధ అసైన్మెంట్ ను పరిశీలించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ చైర్మెన్ వడగన రమేష్, స్టేట్ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రోమన్ రైట్స్ జిల్లా చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, హాసిని ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సాయి ప్రసన్న, ట్రైనర్స్ జ్యోతి, లహరి పాల్గొన్నారు

రహదారి పనుల్లో నిర్లక్ష్యం

- ఇళ్ళ ముందు భారీగా నిలుస్తున్న మురికి నీరు.
- పట్టించుకోని కాంట్రాక్టర్.



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఎలకతుర్తి నుంచి మెదక్ వరకు జరుగుతున్న నేషనల్ హైవే పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా, మురికి నీరు పలు ఇండ్ల ముందు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలో హైవే పనుల్లో భాగంగా, రోడ్డును నిర్మించడంలో భాగంగా కల్వర్టును తీసిన కాంట్రాక్టర్ సగం మేరకు మాత్రమే దానిని నిర్మించి వదిలేసాడు. దీంతో ఇళ్లలోనుంచి వచ్చే మురికి నీరు ఆ కల్వర్టులో నిండిపోయి సమీపంలో ఉన్న గృహాలకు దుర్వాసనతో పాటు, నీరు నిలవడంతో దోమలు, ఇతర క్రిమి కీటకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సదర్ కాంట్రాక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ అతను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పనులను పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు.

కులదురంహకార హంతకులను కఠినంగా శిక్షించాలి

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు డీబీఎఫ్ ఫిర్యాదు



నవతెలంగాణ-మిరుదొడ్డి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32)కులదురంహకార(పరువు)హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ఫిర్యాదు చేశారు. అక్బర్ పేట మండల కేంద్రంలో కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యని తన నివాసంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వివక్షను, కుల దురంహకర హత్యలను అరికట్టాలని, కులాంతర వివాహ జంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినందున నిందితులందరిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. చైర్మెన్ సానుకూలంగా స్పందించి నిందితులపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, జిల్లా నాయకులు పి.కిరణ్ పాల్గొన్నారు.

వార్డులో రోడ్డు మరమ్మతులు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలకు ఇబ్బందులను ఉన్నాయని తన దృష్టికి తీసుకు వచ్చినట్లు కాంగ్రెస్ 15వ వార్డు ఇన్చార్జి జంగం రమేష్ గౌడ్ అన్నారు. గురువారం వార్డులో రోడ్డుతో పాటు కృంగిపోయిన మురికి కాలువ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోగా జనసేన సమస్య పరిష్కరించాలని సూచించడంతో పనులు చేపట్టినట్లు అన్నారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తన వంతు సహకారం అందిస్తున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, కోశాధికారి దుర్గం వేణుగోపాల్, సహాయ కోశాధికారి నారాయణరెడ్డి, జంగం బలరాం గౌడ్, అభి, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ తాజా మాజీ చైర్మెన్ రాజమౌళికి ఘన సన్మానం




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18వ వార్డులో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం వార్డు ప్రజలఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రముఖులు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్‌గా ఐదు ఏండ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వార్డు ప్రజల ఆధ్వర్యంలో రాజమౌళికి ఘన సన్మానం చేయడం జరిగిందని మా వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికై వార్డ్ అభివృద్ధికి విశేష కృషిచేసిన రాజమౌళి సేవలు అభినందనీయం అన్నారు. రాజమౌళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం రాజమౌళి మాట్లాడుతూ, 18 వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని నాకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన 18వ వార్డు ప్రజలకు పదవి ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల సేవకే అంకితం అని అభినందన సభ ఏర్పాటు చేసిన 18 వ వార్డు ఆత్మీయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిరి యూత్ సభ్యులు ఆకట్టుకునే ఫోటో ఫ్రేమ్ అలాగే వార్డ్ సభ్యులు జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం, పి ఆర్ టి యు, రాష్ట్ర సహాయ అధ్యక్షులు రామకృష్ణ, పద్మశాలి సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత
- బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి







నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ గాంధీ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ 420 హామీలను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితో 420రోజులు పూర్తి చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో గ్యారెంటీల పేరుతో 420 బుటకపు హామీలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు.హామీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి 420 రోజులు గడిచిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో 6.47.000 రేషన్ కార్డులు ఇచ్చినామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ యాదవ్, కమ్మరి బాలరాజు, రాజి రెడ్డి, పత్తి బాబుయాదవ్, బాలనర్సయ్య, తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని సొసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్ ఆరోపించారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ 420 హామిలిచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని 420 రోజులైనా అమలు కావడం లేదని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేశ్ గౌడ్ మాట్లాడుతూ వారు ఇచ్చిన హామీలను మరచి ప్రజలకు అన్యాయం చేస్తున్నందున వారికి తగిన బుద్ధి వచ్చేలా చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బాపూజీ విగ్రహానికి వినతి పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన అందించామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రేకుల పల్లి వెంకట్ రెడ్డి, రచ్చ సిద్దు, మాజీ వార్డు సభ్యులు దేవులపల్లి కనకయ్య, పాపి గారి నరేశ్, తుమ్మ కోలు రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పిలుపు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరు వెయ్యి కండ్లతో పథకాల అమలు కోసం ఏదురుచూస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పులామాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక మాట తప్పారని నిరసనగా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో వినతి పత్రం అందజేశారు. మండలంలోని బందారం, కొండపాకలోని గాంధీ విగ్రహాలకు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. బందారంలో రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ రాగల దుర్గయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అలాగే కొండపాకలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దుద్దెడలో బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

రైతులు రైతుభరోసాకు ధరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కోహెడ



ప్రభుత్వం రైతులకు అందించే రైతుభరోసా పథకానికి అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రాకేష్ అన్నారు. మండలంలోని పరివేద గ్రామంలో రైతుల వద్ద నుంచి రైతు భరోసా ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 యాసంగి పంట రైతుభరోసా కొరకు 01 జనవరి 2025లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే రైతుభరోసా అందుతుందన్నారు. అలాగే అర్హులైన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇప్పటికే వస్తున్న రైతులు మరల ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చాడ రాజమల్లారెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

నవతెలంగాణ-నంగునూరు



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి ఆవిష్కరించారు. తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్, నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ..తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాధనకై పోరాటం చేస్తుందని, చట్టసభల్లో విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజిరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు, సిద్దిపేట జిల్లా డివిజనల్ సెక్రటరీ వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

శాసన సభాపతికి వర్గల్ క్షేత్ర ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-వర్గల్



ప్రసిద్ధ వర్గల్ విద్యాధరి క్షేత్రంలో ఫిబ్రవరి 3న జరగనున్న వసంత పంచమి(శ్రీ పంచమి) వేడుకల ఆహ్వాన పత్రికను గురువారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆలయ కమిటీ సభ్యులు దేవత ఓంకార్, మాలె శ్రీనివాస్, సోమేశ్వర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. కాగా వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

కూలీల మృతి పట్ల దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళా కూలీలు ఉపాధి హామీ కూలిలో భాగంగా కూలి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విచారం వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల సంతపాన్ని తెలియజేసారు. ఈ సంఘట దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గాయపడిన క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరిగా జీవిత భీమా వర్తించేల చూడలని, అ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

ఉర్సే షరిఫ్ ఉత్సవాల్లో ఉచిత వైద్యం

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలో మురుషద్ గడ్డాలు జరుగుతున్న ఉర్సే షరిఫ్ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు దీపాల అలంకరణ నిర్వహించారు. కవ్వాలి పాటలతో ఆకట్టుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోనిలోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ భాస్కర్ అమిరిశెట్టి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మూడు రోజులు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత మందుల పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీమ్ షరీఫ్ చిష్తి, వివిధ పీఠాధిపతులు సయ్యద్ ఫర్కాన్ హష్మీ, సయ్యద్ ముక్తార్ హుస్సేని, ఖాజా మహమ్మద్ సాబేర్ షరీఫ్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లిని సందర్శించిన జిల్లా జడ్జి

నవతెలంగాణ-దుబ్బాక



అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లిలోని కూడవెల్లి రామలింగేశ్వరాలయాన్ని సిద్దిపేట జిల్లా జడ్జి సాయి రమాదేవి గురువారం సందర్శించారు. మాఘ అమావాస్య జాతర సందర్భంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి సాయి రమాదేవిని ఆలయ కమిటీ సభ్యులు ఉషయ్యగారి రాజిరెడ్డి,పుద్దోజి ప్రభాకర్ చారి,వేల్పుల యాదయ్యకమటం లత మల్లేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు సంకేత్ శర్మ పలువురున్నారు.

తహసీల్దారుకు వీడుకోలు

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ తహసీల్దారుగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న ఆరిఫాను నర్సన్నపేట మాజీ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి గురువారం మర్కుక్ తహసీల్దారు కార్యలయలంలో శాలువతో సన్మానించి వీడికోలు పలికారు. ఆయన వెంట రెడ్డి సంఘం నాయకులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, తదితరులున్నారు.

ఉప్పరోని గడ్డలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి, శివారు ఉప్పరోనిగడ్డలో మద్దూరు పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలోఫర్టిలిటీ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పశువులకు గర్భ సమస్య టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉషారాణి, నితిన్, గోపాలమిత్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

అమల్లో అధికారుల అలసత్వం..!


-విచ్చవిడిగా అయా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు..
-మండలంలో అమలుకు నోచుకోని ఎన్నికల ప్రవర్తన నియమావళి

నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్,నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు వెలువరించారు. తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేయాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో అయా రాజకీయ పార్టీల నాయకులు మండలంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని పట్టభద్రులు గురువారం ఆరోపించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా అమలు చేయాలని పట్టభద్రులు కోరుతున్నారు.

విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల డైరీ విడుదల

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం సంక్షేమ డైరీ 2025ని గజ్వేల్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ ఆర్.భాను ప్రకాష్ ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణంలో గురువారం తన కార్యాలయంలో విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు సబ్ డివిజన్ ఏడిఈ జి.శ్రీనివాస్, అసోసియేషన్ సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్ స్వామి దాసు, డివిజన్ ప్రెసిడెంట్ వై యాదగిరి, ఇతర సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

రమేష్ కుమార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక నుంచి కామారెడ్డి మున్సిపాలిటీకి బదిలీపై వెళ్తున్న కమిషనర్ కల్యాణం రమేష్ కుమార్‌ను తాజా మాజీ పాలకవర్గ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఏడాది కాలంలో కమిషనర్‌గా రమేష్ కుమార్ చేసిన సేవల పట్ల అభినందనీయమన్నారు. తాజా మాజీ కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, బత్తుల స్వామి,దివిటి కనకయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి,గోనెపల్లి సంజీవరెడ్డి,అధికం బాలకిషన్ గౌడ్, పల్లె రామస్వామి గౌడ్,పలువురున్నారు.

మత్తు పదార్థాల నివారణకు జాగీలాల తనిఖీలు

నవతెలంగాణ-బెజ్జంకి



నిషేధిత పోగాకు ఉత్పత్తులు, మత్తు పధార్థాల నివారణకు జాగీలాల బృందం గురువారం మండల కేంద్రంలోని వివిధ కిరణా,పాన్ దుకాణాలు, వాహనాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సీపీ అనురాధ ఆదేశానుసారం మత్తు పధార్థాల నివారణకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగీలాల బృందం మండలంలో తనిఖీలు చేపట్టిందని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

అనుమతులకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలి

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలోని నూతన గృహ నిర్మాణ దారులు తప్పనిసరిగా పురపాలక సంఘ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, అనుమతులకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. గురువారం అయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా నూతన గృహాలు నిర్మించిన, లేదా అనుమతులకు విరుద్ధంగా గృహ నిర్మాణం చేపట్టిన చర్యలు తప్పవన్నారు. డీటీఎఫ్ కమిటీ సమావేశం అనంతరం బావిస్కాన్ పూల్ వద్ద కుంభాల సంతోష్ రెడ్డి నియమ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాన్ని పోలీసుల సహకారంతో, డీటీఎఫ్ కమిటీ భవన నిర్మాణాన్ని పరిశీలించి 2019 చట్టంలోని సెక్షన్ 181 ప్రకారం అట్టి భవనాన్ని డీటీఎఫ్ సభ్యులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.

అనుమతులు ఇచ్చి సీజ్ చేయడం ఏమిటి

మున్సిపల్ అధికారులే అనుమతులు ఇచ్చి ఇప్పుడు సీజ్ చేయడం ఏమిటని భవన నిర్మాణ యజమాని సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ సర్వేయర్ నుంచి కలెక్టర్ వరకు అన్ని అనుమతులు ఉన్నాయ ని, మున్సిపల్ అధికారుల సూచనల మేరకే నిర్మా ణం చేపట్టినట్లు తెలిపారు. వారు అడిగిన డబ్బులు ఇవ్వనందుకే సీజ్ చేసినట్లు ఆరోపించారు

కూలీల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఉపాధిహమి పనిలో చనిపోయిన మాహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రమాద సంఘటనలో మరణించిన సరోజ, మమత తల్లి కూతురుల కుటుంబాలను ,గాయపడి హుస్నాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను డీబీఎఫ్ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధి హమి పని ప్రదేశం ,జరుగుతున్న పనులపై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడం వల్లనె ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు మరణించిన సంఘటన పై న్యాయ విచారణ వేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇద్దరు మహిళ కూలీలు, అయిదుగురు కూలీలు గాయపడ్డప్పటికి మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ లు సంఘట స్థలాన్ని సందర్శించకపోడం తగదన్నారు. మంత్రి, కలెక్టర్ వెంటనే బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన మహిళ కూలీ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. డీఆర్‌డీఓను కలిసి కుటుంబాన్ని ఆదుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, ఐలయ్య, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు పాల్గొన్నారు.

మృతులకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులో భాగంగా కందారపు సరోజన తన కూతురు అన్నారి మమత ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాయి మీద పడి మరణించారని మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మావో అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ ఉపాధి పనులకు రోజువారి పనుల్లో భాగంగా వెళ్లిన కూలీలకు పని ప్రదేశాలలో రక్షణ లేదన్నారు. గోవర్ధనగిరి లో ప్రమాదం జరిగిన చోట గట్టు పైన పెద్ద పెద్ద బండరాళ్లతో కూడిన ప్రాంతమని, నిత్యం పర్యవేక్షణ చేసి కూలీల రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవలసిన అధికారులు నిర్లక్ష్యం మూలంగానే కూలీలు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షించే అధికారులు కూలీల రక్షణ కోసం కనీస చర్యలు చేపట్టడంలో జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారని, అధికారులు పర్యవేక్షణ పెరగాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్, జిల్లా నాయకులు బోయిని మల్లేశం, మల్కనీఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-కోహెడ



కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వర్లు, విజయకుమారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 13 ఫిబ్రవరి వరకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మైకో బ్యాక్టీరియం లెప్రేసీ అనే బ్యాక్టీరియాతో చర్మానికి, నరాలకు వస్తుందన్నారు. వంశపార పర్యంగా రాదని, 6 నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారి సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి ఉంటాయన్నారు. అలాగే మచ్చలపై స్పర్శ ఉండదన్నారు. నరాలకు వ్యాధి సోకినట్లయితే కాళ్ళు లేక చేతులలో తిమ్మిర్లు, బలహీనత లక్షణాలు కనిపిస్తాయన్నారు. చర్మంపై ఎలాంటి మచ్చలైన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, డాక్టర్‌నుగాని సంప్రదించాలని, ఆందోళన చెందవద్దని నయం అవుతుందని సూచించారు. అనంతరం కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గోవిందు మంజుల, ఆశా కార్యకర్తలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ, పొన్నాల పుష్ప, పాల్గొన్నారు.

అనుమతి లేకుండా హరితహారం మొక్కలు నరికివేత

- జేసీబీని సీజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-కొండపాక



రాజీవ్ రహదారి పక్కన ఏపుగా పెరిగిన హరితహారం మొక్కలను అనుమతి లేకుండా తొలగిస్తుండగా విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు చేరుకొని జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారి పక్కన కొంతమంది వెంచర్ చేయడం కోసం రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. మరికొన్నింటిని తొలగించే ప్రయత్నం చేస్తుండగా విషయం తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ , బీట్ ఆఫీసర్ చందు, రెవెన్యూ అధికారులు చేరుకొని చెట్ల నరికివేతను అడ్డుకున్నారు. చెట్ల నరికివేతకు ఉపయోగించిన జెసిబిని స్వాధీనం చేసుకుని సిద్దిపేట ఫారెస్ట్ కార్యాలయంకు తరలించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ములుగు



విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ములుగు ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. క్షీరసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ, తనకున్న 25 గుంటల భూమిలో వ్యవసాయం పనులు చేస్తాడు. ఇదే క్రమంలో ఉదయం పొలం వద్దకు వెళుతుండగా పొలం గట్టు పైన ఉన్న సర్వీస్ వైరుకు రబ్బర్ పోయి అల్యూమినియం వైర్ తేలి ఉండడంతో శ్రీనివాస్ కాలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంజయ్(15), చెర్రీ,(13),మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

బైకును ఢీ కొట్టిన కారు ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండపాక



బైకును కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి..నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి అనే వ్యక్తి ఎక్సెల్ బైక్‌పై సిద్దిపేటకు వెళ్లేందుకు చేర్యాల వైపు నుంచి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద మలుపు తీసుకుంటుండగా సిద్దిపేట వైపు నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కారు ఢీ కొట్టింది. దాంతో ఆయన కింద పడిపోగా తీవ్ర గాయాలు అయ్యాయి. టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది శ్రీనివాస్, రాకేష్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి ఆయనను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

అవసరం లేదని చెప్పిన గత ప్రభుత్వం వినలేదు

- ఎమ్మెల్సీ కోదండరాం
- ఘోష్ కమిటి ఎంక్వైరీ జరుగుతుంది
- గూడు చెదిరిన దృశ్యం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న కోదండరాం

నవతెలంగాణ-సిద్ధిపేట



50 టీఎంసీలతో మల్లన్న సాగర్ ఏర్పాటు అవసరం లేదని, పరిధిని తగ్గించి నిర్వాసితుల సంఖ్య తగ్గించాలని ప్రభుత్వానికి ఎంత చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్సీ కోదండరాం ఆరోపించారు. ఈ విషయంపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఎంక్వయిరీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. సిద్ధిపేట ప్రెస్ క్లబ్‌లో గురువారం సాయంత్రం మల్లన్న సాగర్ నిర్వాసితులపై కొండి మల్లారెడ్డి రాసిన కవిత సంపుటి "గూడు చెదిరిన దృశ్యం" పుస్తక ఆవిష్కరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తితో కలిసి పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల్లో భూములు, ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డ రైతుల జీవితాలను రచయిత కళ్ళకు కట్టినట్టుగా చూపించారన్నారు. భౌగోళిక పరిస్థితుల పరంగా అంత పెద్ద ప్రాజెక్టు ఆ ప్రదేశంలో నిర్మిస్తే భూకంపాలకు దారితీస్తుందని కేంద్ర సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని గుర్తు చేశారు. ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. మల్లన్న సాగర్‌లో భూమిని కోల్పోయిన ఒక రైతు తన ఇంట్లో తానే సొంతగా చితి పేర్చుకొని చనిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయన్నారు. నిర్వాసితుల స్థితిగతులపై కొండి మల్లారెడ్డి రాసిన గూడూ చెదిరింది కవితా సంపుటి చదివి నిర్వాసితుల జీవితాల్లోకి తొంగి చూస్తే వారు ఎంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు తెలిసిందన్నారు. నిర్వాసితులు ఎప్పటికీ ఆత్మగౌరవంతో బతకలేకపోతున్నారన్నారు. నిర్వాసితుల జీవిత స్థితిగతులపై కొన్ని మల్లారెడ్డి ఇంత చక్కగా పుస్తకం రాయడం గొప్ప విషయం అని అందుకు ఆయనను అభినందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో హన్మంత రెడ్డి, కిసరి స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, మేనేజర్ వెంకటేశం

నవతెలంగాణ-మిరుదొడ్డి



బ్యాంకుసేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య మేనేజర్ వెంకటేశంలు అన్నారు. మంగళవారం అక్బర్పేట-భూంపల్లి మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకులో ఖాతాదారంతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సహకార నిధి డిపాజిట్ పథకంని ప్రారంభించారు. ఈ యొక్క సహకార నిధి బ్యాంక్ డిపాజిట్ పథకం కేవలం 8 ఏండ్లు తొమ్మిది నెలలోనే డిపాజిట్ మొత్తాన్ని రెట్టింపు చేసుకోవడానికి ఈ అవకాశం జనవరి 26 నుండి ఫిబ్రవరి 25 వరకు ఈ యొక్క అవకాశాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలు, గృహ నిర్మాణంపై రుణం మహిళా రుణాలు, బంగారంపై రుణాలు, వాహనాలు రుణాలను, బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పీఏసీఎస్ చైర్మెన్ కైలాసం బ్రాంచ్ మేనేజర్ వెంకటేశం, కార్యదర్శి భగవాన్ రెడ్డి, ఏపీఎం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సరూప బుచ్చయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరులపై పోరాటం

- టీయూ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలి

నవతెలంగాణ-గజ్వేల్



నకిలీ విలేకరులపై పోరాటం ఉధృతం చేస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే 2025 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు గజ్వేల్ ప్రాంతంలో నకిలీ విలేకరులకు రాజ్యమేలుతున్నారన్నారు. వారిని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను తీసుకుందామని పిలుపునిచ్చారు. ఆయా మండలాల్లో విపరీతంగా నకిలీ విలేకరులు ప్రజలను పీడిస్తున్నకు తమ దృష్టికి వచ్చిందన్నారు. జర్నలిస్టుల కాలనీలో ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి అందరూ ముందుకు రావాలనిఅన్నారు. రెవిన్యూ, మున్సిపల్ కు సంబంధించిన సమస్యలను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అందరికీ న్యాయం జరిగేలా ఉంటుందన్నారు. అక్రిడేషన్ కార్డు త్వరలోనే ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు టీయూడబ్ల్యూజే ఒకే విధానంతో పనిచేస్తున్నన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఇచ్చేందుకు సుముఖంగా ఉందని త్వరలోనే అందజేస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకుపోయినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, సురేందర్, నాయిని యాదగిరి, మధుసూదన్ రెడ్డి, బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలకు భద్రత ఏర్పాట్లు

నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వర్గల్ విద్యాసరస్వతి క్షేత్రంలో ఫిబ్రవరి 3న అమ్మవారి జన్మదిన సందర్భంగా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవసాయపకులు యాయవ రం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తెలిపారు. వసంత పంచమి వేడుకలకు ఏర్పాట్లను పరిశీలించడానికి గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డిలు క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడు తూ..వసంత పంచమి వేడుకులకు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నాదని, భక్తులకు సంబంధించిన వాహనాల పార్కింగ్ స్థలాన్ని, ఆలయం చుట్టూ సీసీ కెమెరాల నిఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రం మొత్తం 360 డిగ్రీల్లో సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న సీఎం క్రికెట్ కప్పు పోటీలు

నవతెలంగాణ-సిద్ధిపేట

స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్ వన్ రౌండ్-2 విజయవంతంగా కొనసాగుతుంది. గురువారం ముందుగా పెద్ద లింగారెడ్డిపల్లి, నారాయణరావుపేట్ జట్లు తలపడగా, నారాయణరావుపేట 6 వికెట్ల తేడాతో గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ప్రశాంత్ కు వరించింది. రెండవ మ్యాచ్ మైలారం, మాచాపూర్ జట్ల మధ్య జరుగగా, మైలారం 32 పరుగుల తేడాతో గెలవగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సుమన్ అందుకున్నారు. మూడవ మ్యాచ్ వెల్కటూర్, నారాయణరావుపేట్ జట్ల మధ్య జరుగగా, వెల్కటూరు 26 పరుగుల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సురేందర్ దక్కించుకున్నాడు. నాలుగవ మ్యాచ్ కింగ్ సిటీ, రాక్ స్టార్ టీం జట్ల మధ్య జరుగగా కింగ్ సిటీ 12 రన్స్ తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అజార్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తిని నష్టపరిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-సిద్ధిపేట

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో అక్రమ కట్టడాలు కడితే, ప్రభుత్వ ఆస్తిని నష్టపరిస్తే కాంగ్రెస్ పక్షాన ఊరుకునేది లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షాబుద్దీన్, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ..హైదరాబాద్ రోడ్డులో ఉన్న బ్రిడ్జ్ సైడ్ వాల్ కూలగొట్టినందుకు, నిర్మాణం సరిగా చేపట్టినందుకు, బిల్డింగ్ యజమానిపై చర్య తీసుకొని, బిల్డింగ్‌ను సీజ్ చేసినందుకు సిద్దిపేట జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్, బైరి సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-వర్గల్

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మీనాజిపేట్ గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మీనాజిపేట్ గ్రామానికి చెందిన దుందిగళ్ళ వెంకటేష్ (32) ఈ నెల 12వ తేదీన తునికి ఖల్సా వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. 18 రోజులుగా చికిత్స పొందుతున్న వెంకటేష్ గురువారం మృతి చెందినట్లు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనదారుడుపై మృతుడి సోదడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నవతెలంగాణ-బెజ్జంకి

అతివేగం ఎల్లప్పుడూ ప్రమాదకరమేనని ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత, అందరి బాధ్యతని ఏఎస్ఐ శంకర్ రావు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో గురువారం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులతో పోలీసులు ర్యాలీ నిర్వహించి రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాల ధృవపత్రాలను కలిగియుండాలన్నారు. ద్విచక్ర వాహనదారుల హెల్మెట్, ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ దరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే చర్యలు తప్పవని సూచించారు. హెడ్ కానిస్టేబుళ్లు యూనస్ బేగ్,సుధాకర్ రెడ్డి,పృథ్వీ,సౌజన్య,రవీందర్,శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, ఉపాధ్యాయినిలు,ఆటో కార్మికులు,గ్రామస్థులు హాజరయ్యారు.

నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని మర్కుక్ ఎస్ఐ దామోదర్ సూచించారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు వాడకం, హెల్మెట్ వాడకం, అతివేగం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు, త్రిబుల్ రైడింగ్, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేషం, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

నవతెలంగాణ-ములుగు

ప్రయాణాల సమయంలో రహదారి భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ సూచించారు. ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రహదారి భద్రత మాసోత్సవ అవగాహన కార్యక్రమంలో ములుగు ఎస్సై విజయ్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం , ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ కోరారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో మోడల్ స్కూల్, విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి పెట్టుకోవాలని కోరారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను వాహనదారులు తమ వెంట ఎప్పుడూ ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

ప్రమాదాల నివారణకు ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్టు,హెల్మెట్లను తప్పకుండా ధరించాలని ఏఎస్ఐ సంధాని కోరారు."రోడ్డు భద్రత వారోత్సవాల" ముగింపులో భాగంగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని శివాజీ విగ్రహ చౌరస్తా వద్ద సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు సూచనల మేరకు స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారని ఏఎస్ఐ సంధాని తెలిపారు. అనంతరం హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులను అభినందిస్తూ పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,పోలీసు సిబ్బంది అశోక్,గణేష్ పలువురున్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ఎంజేపీ గురుకుల కళాశాలలో విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీబీసీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు రామలింగయ్య, ప్రవీణ్, డాంబు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి తెలుసుకోవాలని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు విద్యార్థులకు సూచించారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థినీ విద్యార్థులతో ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కారు, ఇతర వాహనాలు నడిపే సమయం సీటు బెల్టు వాడలని అన్నారు. హెల్మెట్ వాడకం ప్రణాయం నుండి విముక్తి కలుగుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యా ర్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ముగింపు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, అర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, ఆటోలను రోడ్డుపై నిలపడం వల్ల ఇతర వాహనాలు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రాంగ్ రూట్ లో ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా ఉన్నత ఆశయాలతో చదువుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై మీ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

ప్రతి ఒక్కరూ రోడ్డు నియమనిబంధనలు పాటించి ప్రమాదాల నివారించాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులచే రాజీవ్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ముందు హెల్మెట్ సీట్ బెల్టు తప్పకుండా ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, సీటు బెల్టు వాడకం ,హెల్మెట్ వాడకం, అతివేగం,రాంగ్ సైడ్ డ్రైవింగ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. త్రిబుల్ రైడింగ్ ,మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనం కు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్ కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మంగోల్ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ చారి పాల్గొన్నారు

గద్దర్‌ను అవమానించిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

-టీయూజేఏసీ డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్ : గద్దర్‌ను పద్మ అవార్డులపై అనుచితంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఈ వాక్యాలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. గురువారం గజ్వేల్ అంబేద్కర్ భవన్లో గద్దర్ జయంతి సందర్భంగా టీయూజేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ పద్మ అవార్డు పై బండి సంజయ్ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోలక్ యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి,కోశాధికారి చంద్రన్న ప్రసాద్, ఉపాధ్యక్షులు అంజలి, పెద్ద యాదగిరి,రాష్ట్ర నాయకులు గంగిరాజు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ ని పదవినుండి తొలగించాలి.

-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్ : ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై అసంబద్ద,అనుచిత వ్యాఖ్యాలు చెసిన బండి సంజయ్‌ని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి నుండి తొలగించాలని గురువారం గజ్వేల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దరన్న జయంతోత్సవ వాల్ పొస్టర్ విడుదల సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గద్దరన్న బీజేపీ కార్యకర్తలను చంపాడని బండి సంజయ్ రాజ్యాంగబద్ద మంత్రి పదవిలో ఉండి రాజ్యాంగానికి విరుద్దంగా విధి రౌడిల మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ప్రధాని మోడి గద్దరన్న సేవలను పొగిడితే ప్రధాని మాటలకు విరుద్దంగా బండి సంజయ్ మాట్లాడటం చూస్తుంటె సంజయ్ కు మానసిక పరిస్థితి బాగలేనట్లుందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలని సూచించారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న జయంతి సభకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,డీబీఎఫ్ కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అద్యక్షుడు దారాఊశి చంద్రం,మల్లేశం,యాదగిరి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలి

-డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-రాయపోల్ :

గద్దరన్నపై అసంబద్ధ, అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్గవహించే గద్దర్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దరన్న బిజెపి కార్యకర్తలను చంపాడని బండి సంజయ్ మంత్రిగా కాకుండా వీధిరౌడిల మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పద్మ అవార్డులు గద్దర్‌కి ఇవ్వాలని ఎవరు అడగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఆ మాటకు వస్తె గద్దర్ కు అవార్డు ఇవ్వాలంటే నొబెల్ బహుమతి కూడా సరిపోదు. మోడి గద్దరన్న సేవలను పొగిడితే, ప్రధాని మాటలకు విరుద్దంగా బండి సంజయ్ మాట్లాడటం చూస్తుంటే సంజయ్ కు మానసిక పరిస్థితి బాగలేనట్లుందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలని సూచించారు. అలాగే శుక్రవారం జనవరి 31 హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న జయంతి సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,విష్ణు,ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

-మాల మహానాడు మండల అధ్యక్షులు కృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ :

ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యల చేసినందుకు గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ ఏ రోజు అవార్డుల కోసం పదవుల కొసం ఆశించకుండ బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ ఏర్పాటులో తన వంతు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. లేనిపక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తునికి మహేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు దోటి బాల రాజు ,బిట్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సదస్సు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో అమెరికా దేశంలోని బిగ్ ఆమ్టాన్ విశ్వవిద్యాలయ ఆచార్యులుతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలలో డిజిటల్ మార్పు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్, లెర్నింగ్ ,ఉపయోగం అని అంశంపై కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే తెలిపారు. ముఖ్య అతిథిగా అమెరికా దేశంలోని బింగ్ హామ్టన్ విశ్వవిద్యాలయం స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ నుంచి ప్రొఫెసర్ సాంగ్ ఓన్ యున్ హాజరై మాట్లాడారు. మెరుగైన సామర్థ్యం ఉత్పాదకత ఏఐ మరియు ఎమ్ఐ పునరావృత్తమయ్యే పనులు. ఆటోమేట్ ప్రక్రియ ప్రీ డిక్టేవ్ మెయింటెనెన యారియా ఏఐ మరియు ఎమ్మెల్యే యొక్క అత్యంత ముఖ్యమైన ప్రయోజన లు మెరుగైన నాణ్యత నియంత్రణ కంప్యూటర్ విజ్ఞానం సిస్టములు ఉత్పత్తులలోని లోపాలను తొలిదశలోనే గుర్తించడం అంశాలను వివరించారు. సాఫ్ట్ చైన్ ఆప్టిమేజేషన్ అనుకూరి కరణ మరియు ఆవశ్యకత మారుతున్న మార్కెట్ డిమాండ్లు కష్ట మా ప్రాధాన్యతలను త్వరగా స్వీకరించడానికి అధిక మొత్తంలో డేటాను ప్రాసెస్ చేయడం ద్వారా వ్యక్తిగతికరించిన ఉత్పత్తులను రూపొందించడంలో సహాయపడతాయన్నారు. అధునాతన రోబోటిక్మేరియ ఆటోమేషన్ డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో ఆర్టిఫిషియల్ మరియు మిషన్ పాత్రను విద్యార్థులు అధ్యాపకులకు ఉపన్యాసం అందించారు. తన విలువైన జ్ఞానాన్ని వారికి వివరంగా వివరిస్తూ పంచుకున్నారు. అనంతరం



విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే. డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ఇండస్ట్రీ లేసన్ డైరెక్టర్ పరుచూరి, సతీష్ చంద్ర ,మేనేజర్ బాపిరాజు తదితరులు ఉన్నారు.

దండోరా దళపతి ఫోటోకి పాలాభిషేకం చేసిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబొద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు మచ్చ బాబు, దినేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు అందించడం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఎస్సీ కులంలో ఉన్న అన్ని ఉపకులలకు సమాన అవకాశాలు రావాలి అంటే అది కేవలం వర్గీకరణతోనే సాధ్యం అవుతుంది అని కఠోర దీక్షతో కుటుంబానికి దూరం అయ్యి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నేడు వర్గీకరణ చివరి దశకు తెచ్చారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ మహేష్,తుర్కపల్లి నాగరాజ్, మచ్చ అశోక్, గడ్డం ఉపేందర్, పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ దుబ్బాక నియెజికవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని వెంకట్రావుపేట గ్రామ సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ సీలివెరీ రాంరెడ్డి, పాతుకుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

చిల్లర రాజకీ యాలు మానుకోవాలి

- ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్

నవతెలంగాణ-తొగుట

రాజకీయంగా ఎదురుకోవాలి తప్ప చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. గురువారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం బుధవారం వెంకట్రావుపేట గ్రామ సమీపంలో ఉన్న వేంకటే శ్వర జాతర వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చింపువేయడం సిగ్గు చేటు అన్నారు. బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ ఓటు హక్కు తో గెలవాలి తప్ప ఈ చిల్లర రాజకీయాలు మాను కోవాలని హితవు పలికారు. లేనియెడల ప్రజాస్వామ్యంలో మీరు రాజకీయంగా బొంద పెట్టబడుతారని హెచ్చరించారు.

కులాంతర వివాహ హత్యలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సిద్ది పేట

సూర్యాపేట జిల్లాలో ఈ నెల 26న జరిగిన కృష్ణ హత్యను ఖండిస్తున్నామని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బేట శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బక్రీచెప్యాల అశోక్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి, భార్గవి అనే యువతీ యువకులు ప్రేమించి పెళ్లి చేసుకున్నారని తెలిపారు. ఆ కులాంతర వివాహాన్ని జీర్ణించుకోలేని భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణను హత్య చేసినట్లు తెలిపారు. కులాంతర వివాహ హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీఎస్ రాష్ట్ర సలహాదారుడు అందేలి బాలరాజు, పెరిక శ్రీనివాస్, మల్లమారి రాజు, రంగధాం భాను, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని మహిళ మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆర్థిక ఇబ్బందులు తట్టులేక మహిళ ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన అక్బర్ పేట-భూంపల్లి మండలం మోతి గ్రామంలో చోటుచేసుకుంది. మోతి గ్రామానికి చెందిన గోతాల జ్యోతి (36)కి కొన్ని సంవత్సరాల క్రితం హార్ట్ ఎటాక్ రావడంతో సర్జరీ చేశారు. బీడీలు చుడుతూ తమ జీవితాన్ని కొనసాగించింది. ఒకవైపు అనారోగ్యం మరోవైపు ఆర్థిక ఇబ్బందులు కావడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు తెలుపుతున్నారు. మృతురాలి అన్న గోత్రాల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేరుకున్నట్లు ఎస్సై హరీష్ తెలిపారు. మృతురాలికి ఒక కొడుకు ఒక కూతురులున్నారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వాడవాడలా మహాత్మ గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-మర్కుక్: మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ ,దుద్దెడ రాములు గౌడ్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, చేబర్తి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా సారథి ఫౌండేషన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ స్వామి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, స్వేరో జిల్లా నాయకులు చిన్ని కృష్ణతో కలసిమహాత్మా గాంధీ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి శాం తి యుత మార్గంగా స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కార్య సిద్దేశ్వర్, ఉపాద్యా యులు నర్సింలు , మాజీ కో అప్షన్ సభ్యులు నయిం షరీఫ్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్ సంజీవ్, తదితరులున్నారు .

నవతెలంగాణ-మిరుదొడ్డి : మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని "జాతీయ కుష్ఠ నివారణ" కార్యక్రమంను ప్రాథమిక పాఠశాల కాసులాబాదు లో ప్రారంబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల విట్టల్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి (లెప్రసి) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే కుష్టువ్యాధి నివారణ ప్రతిజ్ఞను కూడా చేయించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.విఠల్, ఉపాధ్యాయులు సురేష్, కృష్ణమూర్తి, శివకుమార్, విద్యా ప్రకాష్, రామచంద్రం, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: అహింస మార్గంలోనే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని ఆచరించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని, ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ కొనియాడారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది, మాజీ కౌన్సిలర్ ఆస యాదగిరి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బీఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, పర్స కృష్ణ పలువురున్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట : వాసవి క్లబ్స్ వారి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అభయజ్యోతి మానోవికస కేంద్రం మైదానములో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, డిపిటి చింతా రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ అశ్రిత్ కుమార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, 2 నిమిషాల పాటు సిబ్బందితో కలసి మౌనం పాటించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతి పీత మహాత్మా గాంధి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నియోజకవర్గం ఇంచార్జి పూజల హరి కృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, మైనారిటీ నాయకులు కాలీముద్దీన్, మార్క సతీష్, డీసీసీ అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, పూజల గోపికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: అహింస మార్గనిర్దేశకుడు మహాత్మా గాంధీయేనని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి వర్ధంతి నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కుమార్, అక్కరవేణి పోశయ్య, రాములు, లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మెన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, చెన్నారెడ్డి, రమేశ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : మహాత్మా గాంధీ కలలను విద్యార్థిని విద్యార్థులు నెరవేర్చాలని గజ్వేల్ మండలం అమ్మదిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కన్న కలలు ప్రతి ఒక్కరి నెరవేర్చ బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని గాంధీజీ చూపిన బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు భూపాల్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : గాంధీజీ చూపిన బాటలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం కోట మైసమ్మ రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం కృషి చేస్తూ గాంధీజీ కన్నా కళలను నిజం చేస్తుందన్నారు.46

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ గవర్నమెంట్ పల్లెలను అభివృద్ధి చేసే దిశగా పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, నంగునూరు టౌన్ ప్రెసిడెంట్ అనరా జు నాగరాజు, చెలికాని యాదగిరి, శివ గౌడ్, వెంకట్ రెడ్డి, పవన్ కుమార్, ఇమ్రాన్, కృష్ణ పాల్గొన్నారు.






భద్రత

నవతెలంగాణ-చేర్యాల

రోడ్డు ప్రమాదాలకు కారణాలు
రెండే రెండు అవే వేగం ఆగం
వేగంకన్నా ఆగంకన్నా
ప్రాణమిన్న ఇది నిజమన్న
ఆలస్యంగా బయలుదేరొద్దు
మనం ఆగమాగంకావొద్దు
రోడ్డు మీద పోతున్నపుడు
అటు ఇటు చూడాలి
ఎనకా ముందు గమనించాలి
నడచినపుడు జాగ్రత్త
వాహనం నడిపినపుడు
కూడా జాగ్రత్త జాగ్రత్త
హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకో
ఎల్లప్పుడూ నువ్వు రోడ్డు
నియమాలు పాటించాలి
నీ ప్రాణం దండిది దండిది
నువు బ్రతకాలి నిండుగా
మనవల్ల ఇతరులకు
ఇతరులవల్ల మనకు
ఏలాంటి యిబ్బంది
కలగొద్దు కలగొద్దు
అందరు బాగుండాలి
అందులో మనముండాలి
సర్వేజన సుఖినోభవంతు



ఎలికట్టె అయిలయ్య .
గజెటెడ్ హెడ్మాస్టర్
నాగపురి, చేర్యాల మండలం,
సిద్ధిపేట జిల్లా
సెల్ :9989613096

జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ దంపతులు




నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామ సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి జాతరలో తొగుట సీఐ లతీఫ్ బుధవారం రాత్రి సతీ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మతాలకు అతీతంగా అన్ని మతాల వారి సంప్రదాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సీఐ దంపతులు మత సామారస్యాన్ని చాటుతున్నారు. స్వామి వారి ఆశీస్సులతో అందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తాము తిరుపతికి సైతం వెళా మని, తమ పిల్లలు సైతం తమ బాటలో సాగుతున్నరన్నారని చెప్పారు. మొత్తం మీద మత చాంధస వాదంతో కొట్టు మిట్టాడుతున్న వారు లతీఫ్ దంపతులను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. లతీఫ్ దంపతులను మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు తొగుట ఎస్ ఐ రవికాంత్ రావు జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లి గ్రామానికి చెందిన లింగనోళ్ళ సత్తమ్మ (60) గురువారం ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో ఉన్న చెరువులో పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వారు మాట్లా డుతూ మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వం రంగా అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

నవతెలంగాణ-కొండపాక

ప్రతి ఉద్యోగికి తను చేసిన సేవలే గుర్తింపునిస్తాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. గురువారం కుకునూరు పల్లి తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన మల్లికార్జున్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఎక్కడ విధులు నిర్వహిస్తున్న విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ చారితోపాటు పలువురు తహసీల్దారును శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సుజాత వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-సిద్ధిపేట

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతో పట్టణ 35వ వార్డు లో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించినట్లు కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత-శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మం జుల రాజనర్సు పరిశీలించినట్లు తెలిపారు. అవసర మైన వారికి ఆపరేషన్లు చేయిచనున్న ట్లు తెలిపారు. మందులను, కండ్లద్దాలను ఇచ్చినట్లు తెలిపారు.